ప్రజాశక్తి

మంగళవారం 2 సెప్టెంబర్ 2025 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

బుడమేరుపై నిర్లక్ష్యం వీడండి

కలెక్టరేట్ వద్ద ధర్నాలో ఎపియుసిఎఫ్ కన్వీనర్ బాబురావు

వందలాది మంది సంతకాలతో కలెక్టర్‌కు వివిధ సంఘాల నేతలు వినతి

బుడమేరు ముంపు నివారణపై ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలని, శాశ్వత చర్యలు తీసుకోకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడొద్దని ఆంధ్రప్రదేశ్ పట్టణ పౌర సమాఖ్య (ఎపియుసిఎఫ్) కన్వీనర్ సిహెచ్.బాబురావు విమర్శించారు. లక్షలాది మందిని ముంచే బుడమేరు ముంపుపై నిర్లక్ష్యం వహిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. విజయవాడ, ఉమ్మడి కష్ణాజిల్లా అభివద్ధిపై కూటమి ప్రభుత్వం చిన్నచూపు చేస్తోందన్నారు. బుడమేరు ముంపు నివారణకు రూ.10 వేల కోట్లు మంజూరు చేయాలని, శాశ్వత చర్యలు చేపట్టాలని, బాధితులందరికీ సహాయం అందించాలని కోరుతూ సోమవారం విజయవాడలోని కలెక్టరేట్ వద్ద బుడమేరు ముంపు బాధితుల ఐక్యవేదిక ఆధ్వర్యాన ధర్నా నిర్వహించారు. ఈ ఆందోళనకు ఎపి పట్టణ పౌర సమాఖ్య కన్వీనర్ సిహెచ్.బాబురావు మద్దతు తెలిపారు. పలు కాలనీలు, అపార్ట్మెంట్లు, వ్యాపార, వాణిజ్య సంఘాలు, పౌర, ప్రజాసంఘాల నేతలు, ప్రతినిధులు ఆందోళనలో పాల్గొన్నారు. ప్ల కార్డులతో నిరసన తెలిపారు. ప్రభుత్వం స్పందించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పౌర, ప్రజాసంఘాల నేతలు కలెక్టరేట్లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశకు పలు కాలనీలు, సంఘాల తరఫున వందలాది సంతకాలతో కూడిన వినతి పత్రాలను సమర్పించారు. సమస్య తీవ్రతను ప్రభుత్వం దష్టికి తీసుకెళ్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. ధర్నాలో బాబురావుతోపాటు ఐక్యవేదిక కన్వీనర్ ఎంవి.ఆంజనేయులు, కార్పొరేటర్ బోయి సత్యబాబు తదితరులు మాట్లాడారు.

కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశకు వివిధ సంఘాల నేతలు, బాధితులతో కలిసి వినతిపత్రాలు అందిస్తున్న సిహెచ్.బాబురావు, ఎం.వి.ఆంజనేయులు తదితరులు

(పూర్తి వివరాలు 8వ పేజీలో)

ఒక్కొక్కరికి 4.50 లక్షలు వేశాం...ఇంకా డబ్బేంటి ?

కలెక్టర్ ప్రశ్నతో నివ్వెరపోయిన విమానాశ్రయ నిర్వాసితులు

ప్రజాశక్తి - గన్నవరం : 'మీ అకౌంట్లో ఒక్కొక్కరికి రూ.4.50 లక్షలు వేసి ఏడాది అవుతోంది, ఇంకా డబ్బులు అంటారేంటి?' అని కృష్ణాజిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ ప్రశ్నించడంతో గన్నవరం విమానాశ్రయ నిర్వాసితులు నివ్వెరపోయారు. మచిలీపట్నంలో కలెక్టర్ బాలాజీని సోమవారం విమానాశ్రయ నిర్వాసితులు కలిసి ప్రభుత్వ పరిహారం కోసం పదేళ్లుగా ఎదురుచూస్తున్నామని వివరించారు. ఇళ్లు కోల్పోయిన వారికి ఒక్కొక్కరికి రూ.9 లక్షల చొప్పున ఇస్తామని చెప్పారని, కానీ ఇప్పటికీ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని బాధితులు కలెక్టర్ దష్టికి తెచ్చారు. 'ఏంటి మీరు మాట్లాడేది, ఒక్కొక్కరికి రూ.4.50 లక్షల చొప్పున మీ ఖాతాల్లో పడ్డాయి, అందరికీ కలిపి రూ.22 కోట్లు ఇచ్చాం, మళ్లీ మీరు డబ్బులంటారేంటి?' అని కలెక్టర్ ఎదురు ప్రశ్నించారు. దీంతో నిర్వాసితులు ఏం చేయాలో, ఏం చెప్పాలో తెలియక ఒక క్షణం అయోమయంలో పడిపోయారు. నిర్వాసితుల పోరాట సంఘం నాయకుడు ఏసు రత్నం మాట్లాడుతూ...'సార్... ఇల్లు కట్టుకోవడానికి డబ్బులు ఇవ్వాలని పదేళ్లుగా అడుగుతున్నాం, ఒక్కో రైతుకు రూ.10 లక్షలు పైబడి ఇస్తామని చెప్పిన మాటను నిలుపుకోవాలని అధికారులను, ప్రజాప్రతినిధులను అడుగుతూనే ఉన్నాం, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పెద్దవాళ్లను కలిసి మా బాధలు చెప్పుకున్నాం, విమానాశ్రయ విస్తరణలో 423 మంది పేదలు ఇళ్లు కోల్పోయారు, వారిలో 323 ముందే నిజమైన బాధితులు ఉన్నారు, ఆర్అండ్ఆర్ ప్యాకేజీ కింద వారికి స్థలాలు కేటాయించారు, రిజిస్ట్రేషన్లు కూడా చేయించారు, అయితే ఇల్లు కట్టుకోవడానికి ఒక్కొక్కరికి రూ.9 లక్షల నుండి రూ.10 లక్షల వరకు ఇస్తామని హామీ ఇచ్చారు, ఇంతవరకు ఒక్క రూపాయి కూడా మా ఖాతాలో జమ కాలేదు' అని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే కలెక్టర్ బాలాజీ... గుడివాడ ఆర్‌డిఒకు ఫోన్ చేసి విమానాశ్రయ నిర్వాసితులకు డబ్బులు ఎందుకు జమ కాలేదో చెప్పాలన్నారు. అధికారులు చెబుతున్న మాటలకు విసుగుచెందిన పేదలు తమ జిల్లా సరిహద్దుల్లో తవ్విన కాల్వలను పూడ్చివేస్తామని, మళ్లీ తాము ఇళ్లు నిర్మించుకునేందుకు ముందుకు వెళతామని అంటున్నారు.

దావాజీగూడెంలో మహిళల నిరసన

విమానాశ్రయ నిర్వాసితులకు ఒక్క రూపాయి కూడా ఇవ్వకపోవడం పట్ల బాధిత మహిళలు నిరసన వ్యక్తం చేశారు. దళితులమైన తాము పదేళ్లుగా అధికారుల చుట్టూ తిరుగుతున్నా తమ గోడు పట్టించుకునే వారు లేరని, ఇప్పటికైనా పేదలకు ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీవిధంగా ఒక్కొక్కరికి రూ.10 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

దావాజీగూడెంలో నిరసన తెలుపుతున్న మహిళలు

అరకొరగా యూరియా సరఫరా

● గంటల తరబడి క్యూలో రైతులు ● సగం మందికే అందడంతో ఆగ్రహం

ప్రజాశక్తి - గన్నవరం : స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి యూరియా వచ్చిందని తెలియడంతో రైతులు పరుగున వెళ్లారు. గంటల తరబడి క్యూలైన్లో నిలబడ్డారు. చివరకు సగం మందికి కూడా యూరియా అందకుండా పోయింది. దీంతో రైతులు ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిరుత్సాహంగా వెనుదిరిగి వెళ్లారు. ఇదీ సోమవారం కృష్ణాజిల్లా గన్నవరంలోని పిఎసిఎస్ వద్ద కనిపించిన పరిస్థితి. యూరియా కోసం నెల రోజులుగా రైతులు నిరీక్షిస్తున్నారు. మండలంలోని ఇతర గ్రామాలకు కూడా వెళ్లి యూరియా దొరుకుతుందేమోనని ప్రయత్నించారు. ఈ క్రమంలో యూరియాకు మరింత డిమాండ్ ఏర్పడింది. కళ్ల ముందు వరి పైరు ఎదుగుదల లేకుండా పోవడంతో రైతు బాధ వర్ణాతీతంగా ఉంది. పత్తి, కూరగాయ రైతుల పరిస్థితి అలాగే ఉంది. కౌలుదారుల బాధ వర్ణనాతీతం. ఈనేపథ్యంలో గన్నవరం పిఎసిఎస్‌కు యూరియా వచ్చిందని తెలియడంతో రైతులు, కౌలు రైతులు ఎంతో ఆశగా అక్కడికి పరుగులు పెట్టారు. 150 నుంచి 200 మంది రైతులు సొసైటీ వద్ద క్యూ కట్టారు. అయితే అధికారులు కేవలం 150 బస్తాలు మాత్రమే సొసైటీకి సరఫరా చేశారు. ఒక్కో రైతుకు రెండు బస్తాల చొప్పున 75 మందికి మాత్రమే ఇచ్చారు. దీంతో యూరియా అందని వారు ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిరుత్సాహంగా వెనుదిరిగారు. ప్రభుత్వం రైతుల అవసరాలకు అనుగుణంగా సరఫరా చేయకపోవడంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా పురుషోత్తపట్నం సొసైటీకి కూడా 150 బస్తాలు మాత్రమే అందించారు. అక్కడి రైతులు కూడా సరిగా అందలేదని చెబుతున్నారు. ఈ సమస్య ఎప్పటికీ తీరుతుందో తెలియడం లేదని అంటున్నారు.

ఒక్కో సొసైటీకి 500 కట్టలు సరఫరా చేయాలి
ఎస్. సాంబశివరావు, రైతు సంఘం మండల కార్యదర్శి

రైతుల అవసరాలను దష్టిలో పెట్టుకుని మండలంలో ఒక్కో సొసైటీకి 500 యూరియా బస్తాలు సరఫరా చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ప్రస్తుత పరిస్థితుల్లో వరి, పత్తి పంటలకు యూరియా వేయాలి. రైతుల అవసరాన్ని అధికారులు గుర్తించి ప్రభుత్వానికి ఇండెంట్ పెట్టాలి. ఇంకా నిర్లక్ష్యం చేస్తే రైతులు రోడ్లపైకి రావాల్సి వస్తుంది.

గన్నవరం సొసైటీ వద్ద యూరియా కోసం క్యూలో రైతులు

ఎ.కొండూరు ఎఒ సస్పెన్షన్

ప్రజాశక్తి - ఎ.కొండూరు :

ఎన్‌టిఆర్ జిల్లా ఎ.కొండూరు మండలంలో ప్రైవేట్ డీలర్లకు అక్రమంగా యూరియాను తరలించిన మండల వ్యవసాయాధికారి బండ్రెడ్డి సాయిశ్రీ సస్పెండ్ అయ్యారు. ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ పంపిన నివేదిక ఆధారంగా వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఎస్.ఢిల్లీ రావు ఆయనను సస్పెండ్ చేస్తూ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. మార్క్‌ఫెడ్ ఎన్‌టిఆర్ జిల్లా మేనేజర్ ఎం.సాయి నాగమల్లిక, జిల్లా అధికారులు జరిపిన విచారణలో అక్రమంగా యూరియా తరలించినట్లు తేలడంతో ఆయనపై ఉన్నతాధికారులు సస్పెన్షన్ వేటు వేశారు. మండలంలోని పిఎసిఎస్‌లకు, రైతు సేవా కేంద్రాలకు సరఫరా చేసిన 40 టన్నుల యూరియా, 10 టన్నుల డిఎపి ఎరువులను దారి మళ్లించి ప్రైవేట్ వ్యాపారులతో రైతులకు అధిక ధరలకు విక్రయించారని సిపిఎం, టిడిపి నాయకులు, సన్న చిన్నకారు రైతులు ఉన్నతాధికారులకు ఇటీవల ఫిర్యాదు చేశారు. దీంతో మండలంలోని ఎ.కొండూరు, చీమలపాడు, రామచంద్రాపురం గ్రామాల్లో రెవెన్యూ, పోలీస్, మార్క్‌ఫెడ్ వ్యవసాయ శాఖాధికారులు రైతుల సమక్షంలో శనివారం బహిరంగ విచారణ జరిపారు. విచారణలో అక్రమంగా తరలించినట్లు తేలడంతో చర్యలు తీసుకున్నారు.

థింక్ 4 ఎపి ఆధ్వర్యాన

నేడు 'విద్యుత్ రంగంపై సమాలోచన'

ప్రజాశక్తి - విజయవాడ : థింక్ 4 ఎపి ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 10.30 గంటలకు "విద్యుత్ రంగంపై సమాలోచన" కార్యక్రమం జరుగుతుంది. విజయవాడ రాఘవయ్యపార్క్ సమీపంలోని బాలోత్సవ భవనం 2వ అంతస్థులో జరిగే ఈ కార్యక్రమంలో పూణేలోని ఎనర్జీ గ్రూప్ ప్రయాస్ సభ్యులు ఎన్.శ్రీకుమార్, హైదరాబాద్‌కు చెందిన విద్యుత్ రంగ నిపుణులు ఎం.వేణుగోపాలరావు, పిడిఎఫ్ మాజీ ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు, పలు ప్రజా సంఘాల రాష్ట్ర నాయకులు మాట్లాడతారు.

అందుబాటులో 21,167 టన్నుల ఎరువు

● ఇప్పటికి 48,158 టన్నులు సరఫరా ● కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ

ప్రజాశక్తి - విజయవాడ : ఎన్‌టిఆర్ జిల్లాలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్ అవసరాలకు 21,167 టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుత సీజన్లో ఇప్పటివరకు 48,158 టన్నుల ఎరువులు రైతులకు సరఫరా చేసినట్లు తెలిపారు. సోమవారానికి సాధారణ విస్తీర్ణంలో 91 శాతం (94,931 హెక్టార్లకు 86,492 హెక్టార్లలో) పంటలు సాగు చేస్తున్నట్లు తెలిపారు. ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 2వ తేదీ వరకు జిల్లాకు మరో 1,500 టన్నుల యూరియా సరఫరా అవుతుందని తెలిపారు. అలాగే సెప్టెంబర్ 7లోగా మరో 2,750 టన్నుల యూరియాను అందుబాటులోకి తీసుకొస్తామని పేర్కొన్నారు. యూరియా కోసం రైతులు ఆందోళన చెందాల్సిన అవసరంలేదని తెలిపారు. ఎరువుల దుకాణాదారులు ఎక్కువ ధరలు డిమాండ్ చేస్తే కలెక్టరేట్లోని కమాండ్ కంట్రోల్ రూమ్ నెంబర్ 9154970454కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

వార్త మెయిన్‌లో

సమావేశంలో మాట్లాడుతున్న ఎపి రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు

రూ.3 కోట్లతో గ్రంథాలయాల అభివృద్ధికి ప్రతిపాదనలు

పింఛన్లు పంపిణీ చేస్తున్న జిల్లా ప్రత్యేకాధికారి జయలక్ష్మి

సామాజిక భద్రత భరోసా పింఛన్

సిసిఎల్ఎ కమిషనర్, జిల్లా ప్రత్యేకాధికారి జయలక్ష్మి

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : ఎన్‌టిఆర్ భరోసా ద్వారా పేదలకు సామాజిక భద్రత, గౌరవప్రద జీవితానికి భరోసా ఏర్పడుతోందని రాష్ట్ర భూ పరిపాలన ప్రధాన కమిషనర్ (సీసీఎల్ఏ), ఎన్‌టీఆర్ జిల్లా ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి అన్నారు. ఆమె సోమవారం విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, అధికారులతో కలిసి విజయవాడ వన్‌టౌన్ పంజా సెంటర్లో జరిగిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. వార్డు సచివాలయ కార్యదర్శులు, ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా ఇంటింటికి వెళ్లి పెన్షన్లు అందిస్తున్న ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జి.జయలక్ష్మి మాట్లాడుతూ జిల్లాలో ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్ల కింద 2,30,277 పెన్షన్లకు దాదాపు రూ.99.55 కోట్లు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు.

నేడు వర్షాలు

విజయవాడ : ఎన్టీఆర్, కృష్ణాజిల్లాల్లో మంగళవారం మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందనివిపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. ఈశాన్య బంగాళాఖాతం, దానికి ఆనుకుని ఉన్న మయన్మార్ తీరం మీదుగా ఉపరితల ఆవర్తనం సముద్ర మట్టానికి 5.8 కి.మీ ఎత్తులో విస్తరించి ఉందని, దీని ప్రభావంతో రానున్న 24గంటల్లో ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. తీరం వెంబడి 40-50 కిమీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొన్నారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్ళరాదని సూచించారు.

ఆటోను అందజేస్తున్న కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ

యజ్ఞంలా పి-4 అమలు : కలెక్టర్ లక్ష్మీశ

ప్రజాశక్తి - నందిగామ : స్వర్ణాంధ్ర సాకారానికి పేదరికం లేని సమాజం కీలకమని, దీనిలో భాగంగా ప్రవేశపెట్టిన పీ4 కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళుతున్నామని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. నందిగామ ఆర్‌డీవో కార్యాలయం వద్ద సోమవారం జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ.. కేసీపీ లిమిటెడ్ ప్రతినిధులతో కలిసి ముప్పాళ్లకు చెందిన పీ4 బంగారు కుటుంబ లబ్ధిదారు కోట వెంకటరత్నం కుటుంబానికి ఆటో అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జిల్లాలో దాదాపు లక్ష బంగారు కుటుంబాలు ఉన్నాయని, ఇప్పటికి 6,400 మంది మార్గదర్శులు ముందుకొచ్చారని అన్నారు. కుటుంబాల ఆర్థికాభివద్ధికి స్వల్పకాలిక, దీర్ఘకాలిక ప్రణాళికలతో చేయూతనందిస్తున్నారన్నారు. అవసరమైన వారికి వైద్య, విద్యా సేవలు, నైపుణ్యాభివద్ధి, స్వయం ఉపాధి మార్గాలు, ఉద్యోగ అవకాశాలు.. ఇలా వివిధ మార్గాల్లో సాయం అందిస్తున్నారని చెప్పారు. ఆటో ఖర్చులో 60 శాతాన్ని కేసీపీ అందించిందని, మిగిలిన 40 శాతం మొత్తం బ్యాంకు రుణంగా అందజేశామని తెలిపారు. ఇప్పటికే వెంకటరత్నం గుండె శస్త్రచికిత్సకు కూడా సాయమందించినట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో ఆర్‌డీవో కె.బాలకష్ణ, కేసీపీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ వి.మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.

సిపి ఆఫీసులో 83 ఫిర్యాదులు స్వీకరణ

ప్రజాశక్తి - విజయవాడ : నగరంలోని పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సోమవార జరిగిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో 83 ఫిర్యాదులను స్వీకరించారు. సిపి ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాల మేరకు డిసిపి ఏ.బి.టి.ఎస్.ఉదయారాణి ఈ కార్యక్రమం నిర్వహించారు. బాధితుల నుండి వివిధ సమస్యలకు సంబంధించి మొత్తం 83 ఫిర్యాదులను స్వీకరించి వారితో మాట్లాడారు.

వర్షపునీటి పరిస్థితిని పరిశీలిస్తున్న కమిషనర్ ధ్యానచంద్ర

వర్షం నీరు నిల్వ ఉండకుండా చర్యలు

విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : వర్షపు నీరు నిల్వ ఉండకుండా శాశ్వత పరిష్కారానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌యం అన్నారు. నగరంలోని ఎంజి రోడ్, ఈట్ స్ట్రీట్, ఈనాడు, బెంజ్ సర్కిల్, పినమనేని పాలీక్లినిక్ రోడ్, గుణదల ఈఎస్ఐ హాస్పిటల్ రోడ్, మాచవరం ప్రాంతాల్లో ఆయన సోమవారం పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈసందర్భంగా కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ గుణదల ఈఎస్ఐ హాస్పిటల్ వద్ద పుల్లేటి కాల్వ ప్రవహించే దారిలో ఉన్న అడ్డంకులను తొలగించకపోవడంతో అక్కడ చిన్నపాటి వర్షానికే నీరు నిల్వ ఉండడాన్ని గమనించారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్. శ్రీనాథ్ రెడ్డి, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలకష్ణ నాయక్ పాల్గొన్నారు.

విఎంసి పరిధిలో పెన్షన్లు పంపిణీ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర సోమవారం మాచవరంలో ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మధ్యాహ్నం 4.30 గంటల వరకు సర్కిల్ 1 పరిధిలో 20,376 పెన్షన్‌లకు 18,284, సర్కిల్ 2 పరిధిలో 25,793 గాను 22,694, సర్కిల్ 3 పరిధిలో 20,381 గాను 17,998 పెన్షన్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. మిగిలినవి కూడా సత్వరమే అందిస్తామని తెలిపారు.

బాలికతో అసభ్యంగా ప్రవర్తించిన కేసులో ఐదేళ్లు జైలు

ప్రజాశక్తి - విజయవాడ : బాలికతో అసభ్యంగా ప్రవర్తించిన కేసులో నిందితుడికి ఐదేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.10 వేల జరిమానా విధిస్తూ పోక్సో కోర్ట్ జడ్జి వి.భవానీ సోమవారం తీర్పు చెప్పారు. ఇబ్రహీంపట్నం పోలీసు స్టేషన్ పరిధిలో 2019 డిసెంబర్లో స్థానిక పాఠశాల ఉపాధ్యాయుల సూచన మేరకు సమీపంలోని ఇళ్ల వద్దకు అనాధ పిల్లలకు నిధులు వసూలు చేసే నిమిత్తం వెళ్లిన బాలిక పట్ల ఇబ్రహీంపట్నం మండలం మూలపాడుకు చెందిన బడుగు పాపారావు అనే వ్యక్తి అసభ్యంగా ప్రవర్తించాడు. ఆ బాలిక గట్టిగా కేకలు వేస్తూ అతడిని తోసేసి బయటకు వచ్చి కుటుంబ సభ్యులకు వివరించింది. దీంతో బాలిక కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. నిందితుడిని అప్పటి ఇబ్రహీంపట్నం ఎస్ఐ.శ్రీను అదే నెల 18వ తేదీన అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. అనంతరం చార్జిషీటును కోర్టులో ప్రవేశపెట్టరు. విచారణలో నిందితుడిపై నేరం రుజువైంది. దీంతో నేరస్తుడు పాపారావుకు సోమవారం విజయవాడ పోస్కో కోర్ట్ జడ్జి వి.భవానీ ఐదేళ్ల కఠిన కారాగార, రూ.10 వేల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. బాధిత బాలికకు రూ.50 వేలు నష్టపరిహారం వచ్చేలా చూడాలని డిస్ట్రిక్ట్ లీగల్ సెల్ అథారిటీని ఆదేశించారు. ఈకేసులో ప్రాసిక్యూషన్ తరుపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గెడ్డం రాజేశ్వర రావు, సిఎంఎస్ ఇన్‌స్పెక్టర్ జగదీశ్వరరావు, ఇబ్రహీంపట్నం ఇన్‌స్పెక్టర్ ఎ.చంద్ర శేఖర్ పర్యవేక్షణలో 8 మంది సాక్షులను విచారించారు.

WANTED
Wanted Ex. Service Man at Badava Toll Plaza
SRI SAI ENTER PRISES
Kurnool Dist.
Ph:94914 49827

IN THE HON'BLE COURT OF THE VII TH ADDL. SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
IA 304/2021 OS 630/2018

Between
M. Appala Naidu **...Petitioner/Plf.**
And
M.Srinu & Others
....Respondents/Defendents

NOTICE

R 7: Mokara Somi Naidu
S/o. Late Rajanna, D.No.19-14/1-169, Old Raja Rajeswari Peta, Vijayawada, Krishna Dt.
R 8 : Mokara Sankara Rao
S/o. Somi Naidu - Rest do -

పై నెంబరు IA 304/2021 నందు రెస్పాండెంట్లు నెం. 7 & 8 అయిన మీకు ఎన్ని సార్లు నోటీసులు పంపించిననూ మీకు అందని/చేరని కారణంగా ఈ పేపరు ప్రకటన ద్వారా మీ హాజరు నిమిత్తం **తే.16-09-2025దీకి** వాయిదా అయి ఉన్నది. కావున **తే.16-09-2025 ఉ.10:30 ని॥లకు** పై కోర్టులో స్వయంగా గాని వఖీలు ద్వారా కాని హాజరై మీ ఆక్షేపణలు తెల్పగలరు. లేనిచో సదరు కేసుకు మీ పరోక్షమందు తీర్మానించడమగును.

(By Court Order)
A.V.SOMESWARA RAO
Advocate, Visakhapatnam,
Cell: 9395553336
Visakhapatnam
Date:02-09-2025

వేలం ప్రకటన
మహారాజశ్రీ గౌరవనీయులైన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, తిరువూరు వారి కోర్టులో
E.P.No.30/2023 in O.S.No. 139/2021

Between:
పోతురాజు వెంకటేశ్వర్లు ... DHR
And
మాడుగుల విజయమ్మ మరియు ఇంకొకరు ... JDr

1st JDR తాలూకు స్థిరాస్తిని పైనెంబరు గల దావాలో డిక్రీ బాకీ క్రింద జప్తు కాబడి వేలం కావలసిన స్థిరాస్తిని 22-09-2025వ తేదీన ఉదయం 10-30 గంటలకు పైన తెలిపిన కోర్టు వారి యెదుట వేలం జరిపించుటకు వాయిదా వేసియున్నారు. కావలసిన వారు వేలంపాటలో పాల్గొని వేలంపాట పాడుకొన వచ్చును. వేలం కావలసిన స్థిరాస్తి వివరము ఎన్టీఆర్ జిల్లా, గంపలగూడెం మండలం, ఆర్లపాడు రెవెన్యూ గ్రామంలోని RS.No. 55/2 దాఖలా య.0-50 సెంట్ల మెరక భూమికి హద్దులు
తూర్పు : మాడుగుల యాకోబు భూమి
దక్షిణం : గొల్లమందల కాటయ్య భూమి
పడమర: చేబ్రోలు శ్రీను భూమి
ఉత్తరం : కొంగల సోమయ్య మరియు కొంతమంది భూమి "శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం" క
DHR విలువ రూ.4,00,000/-
(నాలుగు లక్షల రూపాయలు)
అమీనా విలువ రూ.3,25,000/-
(మూడు లక్షల ఇరవైఐదు వేల రూపాయలు)

ఇట్లు
చింతల వెంకట రెడ్డి
న్యాయవాది.
తిరువూరు, ఎన్టీఆర్ జిల్లా
సెల్ నెం.**9440764148**

ప్రకటన
మహారాజశ్రీ Vవ, అడిషినల్ జిల్లా జడ్జి వారి కోర్టు, ఏలూరు జిల్లా, ఏలూరు
ఎం.వి.ఓ.పి.నెం.219/2025

బిట్వీన్ :
అనుపోజు పార్వతి ...పిటీషనర్స్
మరియు
కొండకమర్ల అబ్దుల్ వాహెబ్ & Others
...రెస్పాండెంట్స్

టు:
1వ రెస్పాండెంట్ : కొండకమర్ల అబ్దుల్ వాహెబ్, S/o.అబ్దుల్ బాషా, పురుషుడు, వయుస్సు 42 సం॥రాలు, (కారు డ్రైవర్) నెం.AP 28 DR 4603, R/o.H.No.1-4-186/8B, రామ్‌నగర్, మసీద్ స్ట్రీట్, భవానీపురం, విజయవాడ PH.8790014232.

అను వారికి నోటీసులు అమలు కొరకు పై కోర్టు వారి ఎదుట **ది.18-9-2025 తేది ఉదయం 10.30 ని॥లకు** స్వయంగా గాని అడ్వకేట్ ద్వారా గాని హాజరు అయి తమ ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేనియెడల దావా సంగతులు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

బద్ది వరహాలరావు, బద్ది శిరీష
న్యాయవాదులు, విజయవాడ.
సెల్: 9440653935, 9059911539

In the Court of the motor Accident Claims Tribunal (Hon'ble V Addl. District Judge), W.G.Dist, Eluru
M.V.O.P.216/2025

బిట్వీన్ :
ముల్లు రామాంజనేయులు & 2 అదర్స్
& ...పిటీషనర్స్/పిటీషనర్స్
అవనిగడ్డ సుధీర్ & అదర్స్
...రెస్పాండెంట్స్/రెస్పాండెంట్స్

పై నెంబరు గ్రంథంలో **R1** : అవనిగడ్డ సుదీర్, S/o.నరసింహారావు, డ్రైవర్ ఆఫ్ ది లారీ బేరింగ్ నెం.AP 07W 7567, R/o.D.No.7-143 రామనగరం, లక్ష్మీపురం, కృష్ణాజిల్లా. **R2**: తుమ్మెద గాయత్రి, W/o.నరేష్‌బాబు, ఓనర్ ఆఫ్ లారీ బేరింగ్ నెం. AP07 W 7567, R/o.D.No.15-493 నియర్ వినాయక టెంపుల్, మచిలీపట్నం, కృష్ణాజిల్లా. **R3** : నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్, బ్రాంచి మేనేజర్ 2వ ఫ్లోర్, డోర్‌నెం.27-12-76, గరికిపాటి కాంప్లెక్స్, గవర్నర్‌పేట, విజయవాడ, కృష్ణాజిల్లా అను వారికి నోటీసులు అమలు కొరకు పైకోర్టు వారి ఎదుట ది.9-9-2025 తేది ఉదయం 10.30 ని॥లకు స్వయంగా గాని వకీలు గారి ద్వారా గాని హాజరయి తమ ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేనియెడల దావా సంగతులు తమ పరోక్షమున తీర్మానించెదరు.
(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

కొండా యశ్వంత్
అడ్వకేట్, ఏలూరు.
సెల్: 7660870836

ప్రకటన

ఎన్.టి.ఆర్.జిల్లా, తిరువూరు మండలం, యర్రమాడు గ్రామవాస్తవ్యులు శ్రీ బోడెంపూటి శ్రీనివాసరావు గారి భార్య బోడెంపూడి శాంతకుమారి అను తిరువూరు యిలాక సబ్ రిజిస్ట్రారు ఆఫీస్ నందు ది. 19.07.1989వ సం॥ నందు దస్తావేజు రిజిష్టరు చేసుకుని నెం. 1250 /1989 గా యుండియున్నది. సదరు దస్తావేజు తిరువూరు నుండి యర్రమాడు దస్తావేజును జిరాక్స్ తీసుకుని వెళ్ళుచుండగా సదరు దస్తావేజు ది.11.07.2025వ తేదిన ఎక్కడనో జారిపడిపోయినది. కావున దస్తావేజు ఎవరికైనా దొరికినచో ఈ క్రింది ఫోన్ నెంబరుకి ఫోన్ చేయగలరు.

ఇట్లు
తమ విధేయులు
ఫోన్: **9052288450**

ప్రకటన
మహారాజశ్రీ Vవ, అడిషినల్ జిల్లా జడ్జి వారి కోర్టు, ఏలూరు జిల్లా, ఏలూరు
ఎం.వి.ఓ.పి.నెం.224/2025

బిట్వీన్ :
బలిశెట్టి నాగమణి ...పిటీషనర్స్
మరియు
చేదుర్తిపాటి బాబూరావు & Others
...రెస్పాండెంట్స్

టు:
1వ రెస్పాండెంట్ : చేదుర్తిపాటి బాబూరావు S/o.ప్రకాశరావు, పురుషుడు, వయుస్సు 47 సం॥లు, AP 39 VC 6544 R/o.H.No.1/44, జమిగొల్వేపల్లి, పామర్రు, కృష్ణా జిల్లా, సెల్: 9666245983 (ఆటో డ్రైవర్ మరియు యజమాని).

అను వారికి నోటీసులు అమలు కొరకు పై కోర్టు వారి ఎదుట **ది.15-9-2025 తేది ఉదయం 10.30 ని॥లకు** స్వయంగా గాని అడ్వకేట్ ద్వారా గాని హాజరు అయి తమ ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేనియెడల దావా సంగతులు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

బద్ది వరహాలరావు, బద్ది శిరీష
న్యాయవాదులు, విజయవాడ.
సెల్: 9440653935, 9059911539

IN THE COURT OF THE CIVIL JUDGE (SENIOR DIVISION) AT GANNAVARAM
E.A. No. 27/2025 in
E.P. No. 09/2025 O.S. No. 17/2023

Between :
1) Veerapaneni Rajeswara Rao
2) Veerapaneni Rushendra Mani
..... Petitioners / D.Hrs.
AND
Yerlagadda Venkata Koteswara Dhana Lakshmi .... Respondent/ JDR
To,
Respondent/ JDR :
Yerlagadda Venkata Koteswara Dhana Lakshmi, W/o Venkateswara Rao, aged 54 years, R/o Kakulapadu Village, Bapula padu Mandal, Krishna District.

The Respondent/ JDR is hereby called upon to appear in the above mentioned court on 25-09-2025 from 10-30 onwards either in person or through advocate to answer the petition referred to above.

// By order //
K.V. Ramana, B.com, B.L.
Advocate,
Vidya Nagar, Gannavaram,
Cell : 99081 45555

IN THE COURT OF THE CIVIL JUDGE (SENIOR DIVISION) AT GANNAVARAM
E.A. No. 26/2025 in
E.P. No. 02/2025 O.S. No. 22/2023

Between :
1) Veerapaneni Nagendra Vara Prasad
..... Petitoner / DHR
AND
Yerlagadda Venkata Koteswara Dhana Lakshmi .... Respondent/ JDR
To,
Respondent/ JDR :
Yerlagadda Venkata Koteswara Dhana Lakshmi, W/o Venkateswara Rao, aged 54 years, R/o Kakulapadu Village, Bapula padu Mandal, Krishna District.

The Respondent/ JDR is hereby called upon to appear in the above mentioned court on 25-09-2025 from 10-30 onwards either in person or through advocate to answer the petition referred to above.

// By order //
K.V. Ramana, B.com, B.L.
Advocate,
Vidya Nagar, Gannavaram,
Cell : 99081 45555

పరిష్కారమైన అర్జీలనే ఆన్‌లైన్లో చూపాలి : కలెక్టర్

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్, ఇతర అధికారులు

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ప్రజల నుండి అందే మీకోసం అర్జీలను పరిష్కరిస్తేనే పరిష్కారం అయినట్లు ఆన్లైన్లో చూపాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను కోరారు. సోమవారం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ సమావేశ హాలులో సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ, ట్రైనీ కలెక్టర్ ఫర్హీన్ జాహిద్, డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, అదనపు ఎస్పీ సత్యనా రాయణ, మెప్మా పీడీ సాయిబాబు, కేఆర్ఆర్సి ఎస్డిసి శ్రీదేవి, ఆర్డిఓ స్వాతిలతో కలసి మీకోసం నిర్వహించి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చే మీకోసం అర్జీలను ఏ విధంగా పరిష్కరించాలో ఇదివరకే చాలా స్పష్టంగా క్షుణ్ణంగా అందరికీ అర్థమయ్యే రీతిలో వివరించడం జరిగిందన్నారు. ఇదే విధంగా ప్రతి జిల్లా అధికారి క్షేత్రస్థాయిలో వారి సిబ్బందికి శిక్షణ ఇచ్చి ధ్రువీకరణ పత్రం పంపాలని సూచించామన్నారు. అయినప్పటికీ కొందరు అధికారులు నిర్లక్ష్యంగా అర్జీలను పరిష్కరించడం సహించరానిదన్నారు. ప్రజలు ప్రయోజనం పొందకపోయినా పొందినట్లు చూపడం సరైనది కాదని స్పష్టం చేశారు. ప్రజల సమస్యను లేదా ఆర్థిక ప్రయోజనాన్ని పరిష్కరించిన లేదా మంజూరు చేస్తేనే ప్రయోజనం పొందినట్లుగా చూపాలన్నారు. ఇంకా ప్రయోజనం పొందకపోయినట్లయితే ప్రయోజనం త్వరలో పొందుతారని స్పష్టంగా పేర్కొనాలన్నారు.

సిపిడిసిఎల్ ఎస్ఈకి షోకాజ్ నోటీసు

మీకోసం సమావేశానికి సిపిడిసిఎల్ ఎస్ఈ గైర్హాజరవ్వడంతో జిల్లా కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు.అలాగే వివిధ ప్రభుత్వ శాఖల మండల స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో జరిగే మీకోసం కార్యక్రమంలో తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు.మీకోసంలో మొత్తం 139 అర్జీలు అందినట్లు కలక్టర్ కార్యాలయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి శివప్రసాద్, ఆర్డబ్ల్యూఎస్, ఆర్ అండ్ బి ఈఈ లు నటరాజు, లోకేష్ ,డీఈఓ పివిజె రామారావు, డి.ఎస్.ఓ మోహన్ బాబు, పౌరసరఫరాల సంస్థ డిఎం శివరాం ప్రసాదు, జడ్పీ డిప్యూటీ సీఈఓ ఆనంద్ కుమార్ పాల్గొన్నారు.

బాధితులకు పోలీస్ శాఖ అండగా ఉంటుంది : ఎస్పీ

ప్రజలకు మరింత చేరువగా వారి సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకొని, చట్టపరిధిలో విచారణ జరిపి వాటికి అనుగుణంగా త్వరితగతిన పరిష్కారం అందిస్తామని జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక "మీకోసం నిర్వహించి ప్రజల నుండి పిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 39 ఫిర్యాదులు వచ్చినట్లు ఎస్పీ కార్యాలయ అధికారులు తెలిపారు.

బంటుమిల్లి కోర్టు ఎజిపిగా నీరజ

ప్రజాశక్తి-గన్నవరం : కృష్ణాజిల్లా బంటుమిల్లి కోర్టు ఇంచార్జ్ ఏజీపీగా గన్నవరానికి చెందిన సీనియర్ న్యాయవాది జి నీరజ నియమితులయ్యారు. సోమవారం ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

స్టేట్ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా కృష్ణకుమారి

ప్రజాశక్తి-చల్లపల్లి : స్టేట్ ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి నియమితుల య్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు వెలువరించింది. గతంలో చల్లపల్లి జడ్పిటిసిగా పనిచేసిన కృష్ణ కుమారి ప్రస్తుతం చల్లపల్లి సర్పంచ్‌గా ఉన్నారు. కృష్ణాజిల్లా తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శిగా చురుకైన పాత్ర పోషిస్తున్నారు.

వెంకట కష్ణారావు శతజయంతి వేడుకల్లో పాల్గొన్న కూటమి నాయకులు

దివిసీమ అభివృద్ధి ప్రదాత మండలి వెంకటకృష్ణారావు

ప్రజాశక్తి-అవనిగడ్డ : దివిసీమ అభివృద్ధి ప్రదాత మండలి వెంకటకృష్ణారావు అని టిడిపి నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం అవనిగడ్డ వంతెన సెంటర్లో మండల వెంకటకష్ణారావు శతజయంతి ఉత్సవాలలో భాగంగా కష్ణారావు విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కనపర్తి మాట్లాడుతూ దివిసీమ ప్రగతిలో మండలి కుటుంబ పాత్ర గణనీయమన్నారు. వెంకట కష్ణారావు లెగసీని వారి తనయుడు బుద్ధ ప్రసాద్ సమర్థవంతంగా కొనసాగిస్తూ నియోజకవర్గ అభివద్ధి చేస్తున్నారన్నారు. మండలి వెంకట్రామ్, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, గాంధీ క్షేత్రం కార్యదర్శి మట్టి శ్రీనివాసరావు, జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు యా సం చిట్టిబాబు ఎఎంసి వైస్ చైర్మన్ రాజనాల వీరబాబు పాల్గొన్నారు.

రైతుబజార్లో సబ్సిడీపై ఉల్లి అమ్మకాలు

మచిలీపట్నం రైతుబజార్లో ఉల్లిపాయలు విక్రయిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : కర్నూలు పరిసర ప్రాంతాల్లో ఉల్లి రైతులకు గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వం కొనుగోలు చేసి రైతుబజార్ల ద్వారా సబ్సిడీపై వినియోగ దారులకు విక్రయిస్తున్నట్లు మచిలీపట్నం ఎస్టేట్ అధికారి లంకే బలి చక్రవర్తి తెలిపారు. కర్నూల్ రైతులకు ఉల్లిగడ్డలు ఎక్కువగా పండటం, పంట ఒకేసారి రావడం వల్ల అక్కడ రైతులు నష్టపోకుండా ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. బయట మార్కెట్లో కేజీ ఉల్లిపాయలు 25 రూపాయల దాకా అమ్ముతుండగా, సబ్సిడీపై వినియోగదారులకు మొబైల్ వ్యాన్ ల ద్వారా 15 రూపాయలకే విక్రయిస్తున్నట్లు తెలిపారు. **ప్రజాశక్తి- గన్నవరం :** గన్నవరం రైతు బజారులో కర్నూల్ ఉల్లిపాయలు అమ్మకాలు ప్రారంభించినట్లు గన్నవరం రైతు బజార్ ఈవో శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం ఆయన మొబైల్ ఉల్లిపాయల అమ్మకాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఉల్లి రైతులకు పంట నష్టం రాకుండా వారికి గిట్టుబాటు ధర కలిపిస్తూ రైతు బజార్లు ద్వార మొబైల్ వాహనంతో పూర్తి స్థాయిలో అమ్మకాలు చేస్తున్నట్లు చెప్పారు.

సిసిరోడ్లు ప్రారంభిస్తున్న యార్లగడ్డ, ముద్దరబోయిన

సిసి రోడ్లు ప్రారంభం

ప్రజాశక్తి-గన్నవరం : విజయవాడ రూరల్ మండలం నిడమానూరు గ్రామంలో సోమవారం నెహ్రూ నగర్ లో కోటి రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన సిమెం టు రహదారి, సీసీ డ్రైన్లను మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వరరావుతో కలసి ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ప్రారంభించారు. గన్నవరం ఏఎంసీ చైర్మన్ గూడవల్లి నరసయ్య, మండల టిడిపి అధ్యక్షులు గొడ్డళ్ల చిన్న రామారావు, గూడపాటి తులసి మోహన్,దయ్యాల రాజేశ్వరరావు టిడిపి నాయకులు చిరుమామిళ్ల సూర్యం, ఆళ్ల గోపాలకష్ణ, మూల్పూరి సాయి కళ్యాణి పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీ

గుడివాడలో పింఛన్లు అందజేస్తున్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : గుడ్లవల్లేరు మండలంలో ఎన్టీఆర్ భరోసా సెప్టెంబర్ పెన్షన్లను 7,015 మందికిగాను 6478 మందికి పింఛన్లు పంపిణీ చేసినట్లు ఎంపీడీవో మహమ్మద్ ఇమ్రాన్ తెలిపారు. మండలంలోని 17 సచివాలయాలలో వాటిలో ఇప్పటి వరకు 6,478 మందికి పెన్షన్లు పంపిణీ కాగా 92.34 శాతం పురోగతి సాధించినట్లు తెలిపారు. మండల కార్యదర్శులు, పంచాయితీ, సచివాలయ సిబ్బంది, టిడిపి పార్టీ భూత్ ఇన్చార్జీలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** గుడివాడలోని పలు వార్డులు, నియోజవర్గంలో పలు ప్రాంతాలలో ఎన్టిఆర్ భరోసా పెన్షన్లను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోహర్, అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరావు, స్టేడియం కమిటి ఉపాధ్యక్షుడు యలవర్తి శ్రీనివాసరావు, జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, టిడిపి పట్టణాధ్యక్షుడు దింట్యాల రాంబాబు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి :** ఎన్టీఆర్ భరోసా పింఛన్లను చల్లపల్లిలో సోమవారం చల్లపల్లి గ్రామ సర్పంచ్ పైడిపాముల కష్ణకుమారి పంపిణీ చేశారు. చల్లపల్లి నారాయణరావు నగర్, ఎస్టీ కాలనీ, ఎస్సీ కాలనీలకు వెళ్లి వికలాంగులు, పక్షవాత బాధితులు, వద్ధులు, వితంతువులకు పింఛన్లు అందచేశారు. పంచాయతీ ఈఓ పీవీ మాధవేంద్రరావు, గ్రామ సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** ఎన్టీఆర్ భరోసా పథకం లబ్ధిదారులకు ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ సోమవారం అవనిగడ్డ గ్రామంలో పలు ప్రాంతాలలో ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రాం, నియోజకవర్గ టిడిపి పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల :** పమిడిముక్కల మండలంలో అన్ని గ్రామాల్లో పింఛన్లు పంపిణీ చేసినట్లు ఎంపిడిఒ సీతారామరాజు అన్నారు. సోమవారం మండలంలోని లంకపల్లి, కష్ణాపురం, తాడం కి తదితర గ్రామాల్లో సచివాలయ సిబ్బంది పింఛన్లు పంపిణీ చేశారన్నారు. టిడిపి నాయకులు ఆముదాలపల్లి గోపాలకష్ణ, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

పశువుల దాణా పంపిణీ

ప్రజాశక్తి-మోపిదేవి : మండల కేంద్రమైన మోపిదేవి లోని వెటర్నరీ డిస్పెన్సరీ నందు ఎనిమిది టన్నుల పశువుల దాన పంపిణీ కార్యక్రమం సోమవారం వెటర్నరీ హాస్పిటల్‌లో పంపిణీ చ ఏశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి నందిగాం మేరీ రాణి, టిడిపి మండల అధ్యక్షుడు నడకుదుటి జనార్ధన్ రావు, మండల తెలుగుదేశం నాయకులు రావి నాగేశ్వరరావు, రావి రత్నగిరి, మిల్క్ సొసైటీ అధ్యక్షులు బొందలపాటి ప్రసాద్ , తదితరులు పాల్గొన్నారు.

పశువుల దాణా పంపిణీ చేస్తున్న దృశ్యం

ఖరీఫ్ ధాన్యం సేకరణకు సంసిద్ధం కావాలి : కలెక్టర్

ప్రజాశక్తి - కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో ఖరీఫ్ సీజన్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ధాన్యం సేకరణకు సంసిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ, శిక్షణలో ఉన్న కలెక్టర్ ఫర్హీన్ జాహిద్ తో కలిసి జిల్లాలో ధాన్యం సేకరణ కార్యక్రమం పై సంబంధిత అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించి సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ ఖరీఫ్ 2025-26 సీజన్ కు గాను రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయుటకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలన్నారు. ప్రతి క్వింటాలు ధాన్యం సాధారణం రకానికి 2,369 రూపాయలు చొప్పున, గ్రేడ్ ఏ రకానికి 2,389 రూపాయలు చొప్పున మద్దతు ధర కల్పిస్తామని ప్రతి రైతుకు పూర్తి పారదర్శకంగా నేరుగా వారి బ్యాంకు ఖాతాకు జమ చేస్తామని వివరించాలన్నారు. జిల్లాలోని రైతులందరూ వారి ధాన్యమును పూర్తిగా నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఆరబెట్టుకుని తీసుకుని రావలసిందిగా వారిని చైతన్యపరచాలన్నారు. రైతులందరూ ప్రభుత్వం కల్పించిన వాట్సాప్ షెడ్యూలింగ్ అనే అదనపు సౌకర్యాన్ని కూడా ఉపయోగించుకునేలా చొరవ చూపాలన్నారు. ఈ సమావేశంలో పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజరు శివరాం ప్రసాద్, డీఎస్ఓ జి. మోహన్ బాబు, జిల్లా వ్యవసాయ అధికారి పద్మావతి, మార్క్ఫెడ్ జిల్లా మేనేజరు మురళి కిషోర్, మార్కెటింగ్ ఏడి నిత్యానందం పాల్గొన్నారు .

విఆర్ఒల సంఘం నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి చల్లపల్లి : చల్లపల్లి మండల గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం నూతన కమిటీ అధ్యక్షునిగా మల్లవోలు లీల ప్రశాంత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక రెవెన్యూ కార్యాలయ ఆవరణలోని వీఆర్వోల సంఘ భవనంలో సోమవారం ఎన్నికలు నిర్వహించారు. వీఆర్వో మత్తి గోపాలకృష్ణ ఎన్నికల అధికారిగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడిగా ముదునూరు అమలేశ్వరరావు, ట్రెజరర్ నల్లారి ప్రతిమ, సెక్రటరీ దిరిశం రవిబాబులను ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. గతంలో సంఘం అధ్యక్షుడిగా పనిచేసిన పరిశే కిరణ్ బాధ్యతలను నూతన అధ్యక్షుడు లీలా ప్రశాంత్ కు అప్పగించారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు సహచర విఆర్వోలు శుభాకాంక్షలు తెలిపారు.

పాడి రైతులకు తోడ్పాటు

కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పాడి రైతులకు తోడ్పాటునందిస్తూ కృష్ణా మిల్క్ యూనియన్ చర్యలు తీసుకుంటుందని చైర్మన్ చలసాని ఆంజనేయులు అన్నారు. మండలంలోని చిల్లకల్లు కేఎంయూ మీటింగ్ హాల్లో సోమవారం లింగ నిర్ధారిత వీర్యం (పెయ్యి దూడల వీర్యం)ను జగ్గయ్యపేట శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం, ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు, రాష్ట్ర పశుసంవర్థక శాఖ డైరెక్టర్ టి.దామోదర్ నాయుడు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వ పథకంలో భాగంగా సరఫరా చేసే లింగ నిర్ధారిత వీర్యం (పెయ్యి దూడల వీర్యం) డోస్‌కు ధర రూ.150 కాగా ఉమ్మడి కృష్ణాజిల్లాలో రూ.100 సబ్సిడీని కృష్ణా మిల్క్ యూనియన్ భరిస్తూ పాడి రైతులందరికీ కేవలం రూ.50కి అందించేందుకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. దీని వల్ల భవిష్యత్తులో పాడి రైతుల ఉత్పాదకతను పెంచి, స్థిరమైన గ్రామీణ జీవనోపాధిని నిర్ధారించడంలో సహాయపడుతూ, వారి ఆర్థిక స్థితిగతుల పరిపుష్టికి

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ, ఎంఎల్ఎ తాతయ్య, చలసాని

మార్గం సుగమం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కష్ణా మిల్క్ యూనియన్ మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వరబాబు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేందర్, పశు సంవర్థక శాఖ సంయుక్త సంచాలకులు ఎం.హనుమంతరావు, ఈవోడీఎల్డీఏ కె.శ్రీనివాసులు, కృష్ణా మిల్క్ యూనియన్ బోర్డ్ డైరెక్టర్స్ చెరుకూరి లవయ్య, ఎన్.నాగేశ్వరావు, ట్రస్ట్ డైరెక్టర్స్ ఇంజం రామారావు, కోకా వెంకటేశ్వరరావు, పాల సంఘాల అధ్యక్షులు, పాడి రైతులు పాల్గొన్నారు.

సంతకాలు సేకరిస్తున్న రైతు సంఘం నాయకులు

సంతకాల సేకరణ

ప్రజాశక్తి-జి.కొండూరు: పత్తి దిగుమతిపై 11 శాతం పన్ను రద్దు చేస్తూ ఇచ్చిన ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలని కోరుతూ రైతు సంఘాల ఆధ్వర్యంలో చెవుటూరు గ్రామంలో సోమవారం సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా ఎపి రైతు సంఘం ఉపాధ్యక్షులు వై.కేశవరావు, జిల్లా కార్యదర్శి పగడాల వీరాంజనేయులు మాట్లాడుతూ సిసిఐ తక్షణ పుణ నిర్మాణం రైతులకు అనుకూలంగా కింటాకు 10,075 రూపాయలు ప్రకటించాలన్నారు. ఎరువుల సంక్షోభం, బ్లాక్ మార్కెటింగ్‌కు తక్షణ పరిష్కారం చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సంఘం నాయకులు సుంకర ప్రసాద్ , కోటేశ్వరరావు పంది సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

అలరించిన డ్యాన్స్ పోటీలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని స్థానిక ఆకులవారి వీధి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన డాన్స్ పోటీలు ఆకట్టుకున్నాయి. పోటీలను మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర ప్రారంభించారు. చిన్నారులు, పెద్దలు నృత్యాలతో అలరించారు. శ్రీ రాఘవేంద్ర ఫుడ్స్, అకిరా గోల్డ్ వారు స్పాన్సర్‌గా ఉండి అందించిన బహుమతులను అందజేశారు. ఈ పోటీల్లో మొదటి స్థానం పెద్దాపురపు వాగ్దేవి, రెండవ స్థానం మంగళగిరి హిరణ్య, మూడవ స్థానం ఇక్కుర్తి అస్మిత నిలిచారు. వినాయక పందిరిని అద్భుతంగా తన కళా నైపుణ్యంతో తీర్చిదిద్దిన ఇక్కుర్తి బాబీ ను ప్రత్యేకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ కాకర్ల లక్ష్మీనారాయణ, వడేఘర్ ప్రకాష్, మణికంఠ పాల్గొన్నారు.

నేత్రదానంపై అవగాహన

ప్రజాశక్తి-గంపలగూడెం: జాతీయ నేత్రదాన పక్షోత్సవాలలో భాగంగా సోమవారం స్థానిక కేజీబీవీ పాఠశాల విద్యార్థులకు నేత్రదానంపై అవగాహన జరిగిందని పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.వి లక్ష్మి తెలిపారు. జాతీయ అందత్వ నివారణ సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమాల్లో భాగంగా స్థానిక ప్రభుత్వ వైద్యులు జి. శ్రీనివాసరావు ఈ అంశాలపై అవగాహన కల్పించారు. ఒక వ్యక్తి ఎన్ని పర్యాయాలు నేత్రదానం చేయవచ్చో వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బందితో పాటు ఏఎన్ఎం ఎం.రాణి తదితరులు పాల్గొన్నారు.

వైసిపి దుష్ప్రచారాన్ని నమ్మొద్దు : తాతయ్య

ప్రజాశక్తి-వత్సవాయి: పింఛన్లపై వైసిపి దుష్ప్రచారాన్ని ప్రజలు నమ్మొద్దని ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మండలంలోని మంగొల్లు గ్రామంలో ముత్యాల లిఫ్ట్ ఇరిగేషన్ పనులను ఆయన పరిశీలించారు. అనంతరం పెన్షన్ దారులకు పెన్షన్ పంపిణీ చేశారు. గత వైసీపీ పాలనలో అనర్హులకే పెన్షన్లు ఇచ్చారని, అటువంటి వారిని గుర్తించి తొలగిస్తూ, నిజమైన అర్హులకు కొత్తగా పెన్షన్లు మంజూరు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వడ్లమూడి రాంబాబు, మన్నె నారాయణరావు, బొల్లం పురుషోత్తం, నెల్లూరి మాధవరావు, సంక వెంకట్రావు, శీలం నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులకు భద్రత లేదు

బిసివై జాతీయ అధ్యక్షుడు రామచంద్రయాదవ్

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ఏపీలో ప్రభుత్వాలు మారినా.. నాయకులు మారినా.. అధికారం మారుతున్నా ప్రభుత్వ ఉద్యోగులకు భద్రత లేకుండా పోయిందని బీసీవై జాతీయ అధ్యక్షుడు బోడే రామచంద్ర యాదవ్ విమర్శించారు. సోమవారం ఏపీసీపీఎస్ పెన్షన్ మార్చ్ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వాలు తీసుకుంటోన్న నిర్ణయాల వల్ల, ఉద్యోగస్తుల పట్ల అనుసరిస్తోన్న విధానాల వల్ల ప్రభుత్వ ఉద్యోగుల పరిస్థితి దినదినగండంగా మారిందన్నారు. ప్రభుత్వాలు మారుతున్న ప్రతిసారి ఉద్యోగులపై వేధింపులు ఎక్కువ అవుతున్నాయన్నారు. ఉద్యోగుల హక్కులు అణిచివేతకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులను నాన్ టీచింగ్ పనులకు వాడుకుంటూ పోలీసు, రెవెన్యూ ఉద్యోగులను అధికారంలో ఉన్న పార్టీ కార్యకర్తల్లా వాడే పరిస్థితికి ప్రభుత్వాలు దిగజారిపోయాయన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తాము అధికారంలోకి వస్తే సీపీఎస్ రద్దు చేస్తామని గతంలో జగన్మోహన్‌రెడ్డి, తర్వాత కూటమి నాయకులు అందరూ ఉద్యోగస్తుల ఓట్లతో గద్దె నెక్కాక ఉద్యోగులను మోసం చేస్తున్నారని విమర్శించారు. చంద్రబాబు కళ్లు తెరచి సీపీఎస్‌ను వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ స్కీమ్ అమలు చేయాలని.. ఈ విషయంలో ఏపీ సిపిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ పోరాటానికి బీసీవై పూర్తిస్థాయిలో మద్దతు ఇస్తుందని తెలిపారు.

హామీల అమల్లో ప్రభుత్వం విఫలం

ప్రజాశక్తి-విస్సన్నపేట: వైసిపి విస్సన్నపేట మండల విస్తృతస్థాయి సమావేశం సోమవారం స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి తిరువూరు నియోజకవర్గ ఇన్చార్జ్ నల్లగట్ల స్వామిదాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మద్దిరెడ్డి సూర్యనారాయణరెడ్డి, ఓలేటి దుర్గారావు, భీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి, సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి పాల్గొన్నారు.

వికలాంగుల పెన్షన్లను పునరుద్ధరించాలి

ప్రజాశక్తి-విజయవాడ సిటీ : వికలాంగుల పెన్షన్లను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయడంతో వికలాంగులు మానసిక శోభకు గురికావాల్సి వస్తుందని సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు అన్నారు. సోమవారం పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న సత్యబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు పూర్తయినప్పటికీ వృద్ధాప్య వితంతు వికలాంగులు ఒంటరి మహిళ సామాజిక సంక్షేమ పెన్షన్లు అర్హులైన లబ్ధిదారులు సచివాలయం ద్వారా కనీసం దరఖాస్తు పెట్టుకొనుటకు కూడా ఉత్తర్వులు విడుదల చేయకపోవడం దారుణమన్నారు. వికలాంగుల పెన్షన్లు రద్దు చర్యలను నిలుపుదల చేయాలని కోరారు.

పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని చిల్లకల్లు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు సోమవారం పంపిణీ చేశారు. జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, ఏపీ యానిమల్ హస్బండరీ స్టేట్ డైరెక్టర్ దామోదర్ నాయుడు, ఆర్‌డిఒ బాలకృష్ణ కలిసి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మున్సిపల్ కమిషనర్ తులసి కృష్ణారావు, ఎంపీడీవో నితిన్, పాల్గొన్నారు.

యూరియా కోసం కలెక్టర్‌కు వినతి

వరి, మొక్కజొన్న, మిర్చి తదితర పంటకు కావలసిన యూరియాను రైతులకు కొరత లేకుండా అందజేయాలని రైతు సంఘం నాయకులు జిల్లా కలెక్టర్ లక్ష్మీశాను కోరారు. మండలంలోని చిల్లకల్లు గ్రామానికి సోమవారం జిల్లా కలెక్టర్ లక్ష్మీశా వచ్చిన సందర్భంగా ఆయనను రైతు సంఘం నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం డివిజన్ నాయకులు కాకనబోయిన లింగారావు, ప్రజా సంఘాల నాయకులు కోటా కృష్ణ, కె రామకోటి, కె సుశు డు, సిహెచ్ నరేంద్ర, షేక్ గౌస్‌మియా, కె వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

15న లేబర్ కమిషనర్ కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయండి

బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పారావు

ప్రజాశక్తి-మైలవరం: బిల్డింగ్ వర్కర్స్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 15వ తేదీన విజయవాడలోని రాష్ట్ర లేబర్ కమిషన్ కార్యాలయ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్టపు అప్పారావు పిలుపునిచ్చారు. స్థానిక నూజివీడు రోడ్‌లోని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో సోమవారం కార్మికుల విస్తృత సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి తన ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా భవన నిర్మాణ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ద్వారా రావలసిన క్లైములు ఇవ్వడం లేదని, సంక్షేమ బోర్డు పున ప్రారంభించడం లేదని అన్నారు. రాష్ట్రంలో 25 లక్షలకు పైగా నిర్మాణ రంగంలో కార్మికులు ఉపాధి పొందుతున్నారని వీరిలో 18 లక్షలకు పైగా రాష్ట్ర బిల్లింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డులు తమ పేర్లు నమోదు చేసుకుని ఉన్నారని వీరిలో ఏ ఒక్కరికి సంక్షేమ బోర్డు ద్వారా నిధులు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏ వెంకటేశ్వరరావు, బిల్లింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ధరణి కోట శ్రీనివాసరావు, జిల్లా సహాయ కార్యదర్శి సిహెచ్ సుధాకర్ రెడ్డి, సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్ సుధాకర్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మైలవరం మండలం అధ్యక్ష లు ఎం శ్రీనివాస్, కార్యదర్శి సురేష్, యూనియన్ నాయకులు ఎం దుర్గారావు, వి శ్రీనివాసరావు, ఆంజనేయులు, కోటి తదితరులు పాల్గొన్నారు. **తిరువూరు:** నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమ బోర్డును పని చేయించి పథకాలు కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 15వ తేదీన జరగనున్న రాష్ట్ర లేబర్ కమిషనర్ కార్యాలయ

మైలవరంలో కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న అప్పారావు

ముట్టడిని జయప్రదం చేయాలని సిఐటియు ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు అగ్నిపర్తి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. తిరువూరు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గత ప్రభుత్వం తెచ్చిన 1214 సర్క్యులర్ రద్దు చేసి సంక్షేమ బోర్డు కొనసాగిస్తామని చెప్పిన టీడీపీ అధికారంలో వచ్చి 15 నెలలు అవుతున్నా నేటి వరకు అమలు చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి అప్పారావు, సిఐటియు నాయకులు ఎస్వీ భద్రం, బి.వెంకటేశ్వరరావు, యూనియన్ మండల కార్యదర్శి షేక్ కాసిం పాల్గొన్నారు.

ప్రజాశక్తి
జిల్లా వార్తలు 5
మంగళవారం 2 సెప్టెంబరు 2025

వేసేద్దాం ప్లాట్లు..కొట్టేద్దాం కోట్లు...

- యథేచ్ఛగా విక్రయాలు
- గన్నవరంలో రియల్ఎస్టేట్‌దారుల మాయ

గన్నవరం నియోజకవర్గంలో రియల్ ఎస్టేట్ మాయాకాలం నడుస్తోంది. ఒకవైపు రాజధాని హడావుడి, నూతన రహదారులు అంటూ ప్రచారం.. జరుగుతుండటంతో ఇక్కడ భూముల ధరలకు రెక్కలొచ్చాయి. అలాగే కేవలం 35 కిలోమీటర్ల దూరంలో వున్న రాజధాని అమరావతికి కొత్త రైల్వే మెట్రో మార్గం వచ్చేస్తోంది' అంటూ రియల్ఎస్టేట్ వ్యాపారులు ఆకర్షణీయమైన బ్రోచర్లతో మాయ చేస్తున్నారు. కొంతమంది అనధికార లే అవుట్ల యజమానులు మ్యాపులు వేసి అరచే తిలో వైకుంఠం చూపిస్తున్నారు. అన్ని అనుమతులు ఉన్నాయని ప్లాట్స్ కొన్న వారికి ఎటువంటి ఇబ్బందులు ఉండవని, వెంచర్ లో కామన్ సైట్ కూడా ఉందని 40 అడుగులు, 30 అడుగులరోడ్డు ఉన్నాయంటూ ప్రజలను నమ్మించి వారి వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు.

ప్రజాశక్తి-గన్నవరం : అంతర్జాతీయ విమానాశ్రయానికి, హెచ్ సి ఎల్ కంపెనీకి కూతవేటు దూరంలో ఉన్న గన్నవరం ప్రాంతం అన్ని విషయాల్లో అభివద్ధి చెందుతోందని రియల్ ఎస్టేట్ వ్యాపారులు పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు. అనధికార రియల్ ఎస్టేట్ లేదా వుట్లు పుట్ట గొడుగుల్లా వెలుస్తున్నాయి. కూటమి అధికారంలోకి రావడంతో అనధికార లే అవుట్ల వారికి కలిసొచ్చినట్లయింది. గతంలో తక్కువ ధరకు కొనుగోలు చేసిన భూముల్లో రియల్ ఎస్టేట్ వెంచర్లు వేస్తున్నారు. నియోజకవర్గంలోని విజయవాడ రూరల్ మండలం, గన్నవరం మండలంతో పాటు బాపులపాడు మండలంలోని మేజర్ పంచాయితీల్లో అనధికార లేఅవుట్లు ఎక్కువగా ఉన్నాయి. ఆదే మంటే ఎటువంటి ఇబ్బందులు లేవని కొనుగోలుదారులను రియల్ ఎస్టేట్ వ్యాపారులు నమ్మబలుకుతున్నారు. గన్నవరం మండలంలో సుమారు 20కి పైగా, విజయవాడ రూరల్ లో సుమారు 30కి పైగా అనధికార లే అవుట్లు ఉన్నాయి. గతంలో ఎకరం సుమారు రూ.30 లక్షలు ఉంటే ఇప్పుడు రూ1 కోటి వరకు ధర పలుకుతోంది.

సీఆర్డీఏ పరిధి కావడంతో వదిలేస్తున్న మండల స్థాయి అధికారులు

లేఅవుట్ల అనుమతులు అన్నీ సీఆర్డీఏ పరిధిలో ఉండటంతో స్థానికంగా ఉన్న పలు రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖలకు అనధికార లేదా పుట్లపై చర్యలు తీసుకునే అవకాశం లేకుండా పోయింది. మొత్తం సీఆర్డీఏ చూసుకుంటుం దని స్థానిక ప్రభుత్వ శాఖలు మిన్నకుండిపోతున్నాయి. దీంతో ప్లాట్ల కొనుగోలుదారులు నష్టపోయే పరిస్థితులు నెలకొన్నాయి. అనధికార లేఅవుట్ల నిర్వాహకులు అమ్ముకుని సొమ్ము చేసుకున్న తర్వాత కానీ అనుమతులు లేవన్న విషయం బయటకు రావడం లేదు. దీంతో ప్లాట్లు కొనుగోలు చేసిన వారే మునిగిపోతున్నారు. సీఆర్డీఏ.. తన నోటీసుకు వచ్చిన లే అవుట్లపై స్థానిక అధికారులకు సమాచారం ఇచ్చినా.. లేక స్థానికంగా ఉండే ప్రభుత్వ శాఖల అధికారులు సీఆర్డీఏ అధికారులకు అనధికార లేఅవుట్లపై తెలియజేసినా వినియోగదార్లు మోసపోకుండా ఉంటారనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తం అవుతోంది.

కామన్ సైట్ లూ అమ్మేస్తున్నారు...

లే అవుట్లో ఎకరానికి 10 సెంట్లు చొప్పున ప్రతి లే అవుట్లో కామన్ సైట్ వదలాల్సి ఉంటుంది. చాలా వెంచర్లలో కామన్ సైట్లో దేవాలయాలు కట్టి మిగిలింది కబ్జా చేస్తున్నారు. కొన్నిచోట్ల కామన్ సైట్ అనేది లేకుండా మొత్తం అమ్ముకుని సొమ్ము చేసు కుంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఇలాంటి అక్రమ లే అవుట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

కమాండ్ (కలెక్షన్) కంట్రోల్ రూమ్ రద్దు

- 'ప్రజాశక్తి' వార్తకు స్పందన

ప్రజాశక్తి- కలక్టరేట్ (కృష్ణా) : వైద్య ఆరోగ్యశాఖ లో 'కలెక్షన్ కింగ్ ' నిబంధనలకు విరుద్ధంగా కమాండ్ (కలక్షన్) కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పైలుకో రేటు పెట్టి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వైద్యాధికారి పేరిట గత శుక్రవారం ప్రజాశక్తి జిల్లా పేపర్‌లో ప్రచురించిన వార్తపై జిల్లా ఉన్నతాధికారులు స్పందించారు. కంట్రోల్ రూమ్‌ను రద్దు చేసి ఇక్కడ డిప్యూటెషన్‌పై విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని యథా స్థానాలకు పంపిస్తూ సోమవారం ఆదేశాలు జారీ చేశారు.

'మనకోసం మనం ట్రస్ట్'కు విరాళం

ప్రజాశక్తి-చల్లపల్లి : స్వచ్ఛ సుందర చల్లపల్లి సాధన కోసం అభివద్ధి, సుందరీకరణ పనులు చేపడుతున్న మనకోసం మనం ట్రస్టుకు దాతలు సోమవారం 60 వేల రూపాయలు విరాళం అందజేశారు. భట్లపెనుమర్రు ప్రముఖులు చలసాని కాంచన జ్ఞాపకార్థం ఆయన కుమార్తె శ్రీలక్ష్మి, అల్లుడు నరహరి(ఎన్నారై) వారి కుమార్తెలు డాక్టరు హారిక,సమ్రతలు స్వచ్ఛ చల్లపల్లి సారథి డాక్టర్ డి ఆర్ కె ప్రసాద్‌ను కలిసి స్వచ్ఛ చల్లపల్లి అబివృద్ధి కోసం చెక్కును అందజేశారు. పాగోలు తన స్వగ్రామం అని స్ఫూర్తివంతంగా జరుగుతున్న స్వచ్ఛ ఉద్యమం గురించి తెలుసుకొని తమ వంతు సామాజిక బాధ్యతగా వీరాళం అందించాలని భావించినట్లు కంఠంనేని నరహరి తెలిపారు.

మాట్లాడుతున్న బొడ్డు నాగేశ్వరరావు

బాలికల అభ్యున్నతికి పాటుపడిన ఝాన్సీరాణి

ప్రజాశక్తి-గన్నవరం : చక్కటి విద్యాబుద్ధులు నేర్పడం ద్వారా గ్రామీణ ప్రాంతంలోని బాలికల అభ్యున్నతికి ఝాన్సీరాణి బాటలు వేశారని మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు అన్నారు. సోమవారం గన్నవరం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల హెచ్ఎం డి.ఝాన్సీ రాణి ఉద్యోగ విరమణ సందర్భంగా సోమవారం పాఠశాలలో అభినందన సభ జరిగింది. ఈసందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ సుదీర్ఘకాలం పాటు ఝాన్సీ రాణి ప్రభుత్వ విద్యా రంగంలో చేసిన సేవలను కొనియాడారు. ఉద్యోగంలో చేరిన తర్వాత రిటైర్మెంట్ సహజమని, తర్వాత కాలంలో కూడా విద్యార్థుల అభివద్ధికి అవసరమైన సహకారం అందించాలని చెప్పారు. అనంతరం ఝాన్సీ రాణి దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కొండా రవి, యుటిఎఫ్ నేతలు మరీదు వరప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు.

క్రీడా పోటీల్లో వివి ఇనిస్టిట్యూట్ విద్యార్థినుల ప్రతిభ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక వివి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాల విద్యార్థులు క్రీడా దినోత్సవం, తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా చేబ్రోలు హను మయ్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మా స్యూటికల్ సైన్సెస్ చోడవరంలో నిర్వహించిన సాంస్కతికవ క్రీడా పోటీలలో పాల్గొని విజయం సాధించారు. ఈ పోటీలలో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ కళాశాలల నుండి విద్యార్థులు పాల్గొన్నారు. గుడ్లవల్లేరు ఫార్మసీ కళాశాలలో బీఫార్మసీ నాలుగవ సంవత్సరం చదువుతున్న ఎన్ జయశ్రీ, వి భావన క్యారమ్స్ డబుల్స్ లో రెండవ స్థానంలో నిలిచారు. సాంస్కతిక పోటీల్లో భాగంగా నిర్వహించిన జానపద నత్య ప్రోటీలలో బీఫార్మసీ మూడవ సంవత్సరం చదువుతున్న ఝాన్సీ లక్ష్మి. వై లక్ష్మీ శరణ్య. పి జాఫ్రిన్ ఎస్ లావణ్య, పీ స్వప్నిక, జె హనీషా, ఆర్ గాయత్రి అద్భుత ప్రదర్శన కనబరిచి రెండవ స్థానంలో నిలిచారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ లక్ష్మణరావు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా విజయం సాధించిన విద్యార్థులకు ప్రశంసా పత్రంతో పాటు మొమెంటొ బహుకరించారు. విద్యార్థులను ప్రోత్సహించిన స్పోర్ట్స్ ఇన్చార్జి డాక్టర్ టి బాలకష్ణ మరియు కల్చరల్ ఇన్చార్జ్ డాక్టర్ వి రజిని, అధ్యాపకురాలు టి కుందనాను ప్రత్యేక అభినందనలు తెలిపారు. విద్యార్థులను కళాశాలప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపకులు అభినందించారు.

సాధించిన సర్టిఫికెట్లతో విద్యార్థినులు

జీవిత బీమా వారోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : ఈనెల 9వ తేదీ వరకు జీవితబీమా వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా ఎల్ఐసి సీనియర్ డివిజనల్ మేనేజర్ జి.సుధాకర్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమానికి పతాక ఆవిష్కరణ చేసి బీమా వారోత్సవాలను ముఖ్యఅతిథిగా విచ్చేసిన సీనియర్ సివిల్ జడ్జి కె.వి. రామకృష్ణ వారోత్సవాలను ప్రారంభించారు. మచిలీపట్నం డివిజనల్ కార్యాలయంలో జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం ఆయన జీవిత బీమాపై ఉపయోగాలను వివరించారు. భారతీయ జీవితబీమా సంస్థ ప్రపంచంలోనే అత్యుత్తమ జీవితబీమా సంస్థ అని తెలిపారు.

మత్స్యరంగంలో జీవనోపాధి మెరుగుదలకు చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలోని తీర ప్రాంతంలో మత్స్యరంగంలో జీవనోపాదుల మెరుగుదలకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ అధ్యక్షతన తన ఛాంబర్ లో గ్రీన్ క్లైమేట్ ఫండ్స్‌పై జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. సమావేశంలో ప్రధానంగా పీతల సాగు, సముద్రపు నాచు సాగు, అలంకార చేపల పెంపకం, మెరైన్‌ఫిష్ కేజ్ కల్చర్, మడ అడవుల పెంపకం సంరక్షణకు చేపట్టవలసిన కార్యచరణపై సహాయ కలెక్టర్ ఫర్హీన్ జాహిద్ తో కలిసి అధికారులతో చర్చించారు. ఈ క్రమంలో ఆయన వర్చువల్ విధానంలో సంబంధిత అంశాలపై నేషనల్ రిసోర్స్ మేనేజ్మెంట్ స్పెషలిస్ట్ మహమ్మద్ రఫిక్ తో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎంతో తీర ప్రాంతం కలిగిన జిల్లాలో మత్స్య సంపద అభివద్ధి, జీవనోపాదులకు కషి చేయాలని అధికారులకు సూచించారు. నాగాయలంక, కోడూరు ,కత్తివెన్ను వంటి తీరప్రాంత మండలాలు పీతల సాగుకు అనువైన ప్రాంతమని, అందుకు అవసరమైన పీతల సీడ్ ను ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకునేందుకు సాధ్యసాధ్యాలను పరిశీలించాలని, అదేవిధంగా మార్కెటింగ్ సౌకర్యాలు పరిశీలించాలని మత్స్య శాఖ అధికారులకు సూచించారు. అవసరమైతే ఇతర ప్రాంతాలలోని పీతల సాగుపై అవగాహన కల్పించేందుకు ఆసక్తి గల రైతులకు టూర్లు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో మత్స్య, వ్యవసాయ, అటవీ శాఖల అధికారులు నాగరాజ, ఎన్ పద్మావతి, సునీత, డీఆర్డీఏ పీడీ హరిహరనాథ్, జెడ్పీ డిప్యూటీ సీఈవో డాక్టర్ ఆనంద్ కుమార్, స్టేట్ ప్రాజెక్ట్ మేనేజర్ ఉష పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ డికె బాలాజీ

మొవ్వ ఎంపిడిఒగా సుహాసిని

ప్రజాశక్తి-మొవ్వ : పామర్రు నియోజకవర్గంలోని మొవ్వ మండల పరిషత్ అభివద్ధి అధికారిణిగా దయాల సుహాసిని సోమ వారం బాధ్యతలు చేపట్టారు. మొవ్వ ఎంపీడీవోగా జూన్ 27న బాధ్యతలు స్వీకరించిన ఆమె జూలై 28న బాపట్లలో నెల రోజులపాటు జరిగిన తరగతులకు హాజరై శిక్షణ పొందారు. ఆ నెల రోజులు ఎంపీడీవో(పూర్తి అదనపు బాధ్యతలు)గా మండల పరిషత్ పరిపాలన అధికారి ఎన్.శ్రీనివాసరావు వ్యవహరించారు. సోమవారం ఆయన నుంచి బాధ్యతలు తిరిగి చేపట్టిన అనంతరం పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు వర్ల కుమార్ రాజాను మర్యాదపూర్వకంగా కలుసుకుని అభినం దనలు తెలిపారు.

ఎదురుమొండి-గొల్లమంద రోడ్డుకు త్వరలో శంకుస్థాపన : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-అవనిగడ్డ : నాగాయలంక మండలం ఎదురు మొండి గొల్లమంద వయా బ్రహ్మయ్య గారి మూల రహదారి నిర్మాణానికి త్వరలో శంకుస్థాపన చేస్తామని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. సోమవారం అవనిగడ్డలోని ఎమ్మెల్యే కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఈ రహదారి శంకుస్థాపనకు రాష్ట్ర ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అంగీకరించినట్లు తెలిపారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో హాస్య ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ ఇన్వెస్ట్మెంట్ బ్యాంకు నిధులు 13 కోట్ల 88 లక్షలతో నిర్మించ తలపెట్టిన ఈ రోడ్డు టెండర్ ప్రక్రియ ముగిసినట్లు తెలిపారు. త్వరలో శంకుస్థాపన తేదీ ఖరారు చేస్తారని ఎమ్మెల్యే చెప్పారు.

బాధితులతో మాట్లాడుతున్న సత్యబాబు

ముంపు సమస్యను పరిష్కరించాలి : సత్యబాబు

ప్రజాశక్తి-విజయవాడ సిటీ : ఆదివారం అర్ధరాత్రి కురిసిన చిన్నపాటి వర్షానికే ఇళ్లలో నీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. స్థానికులు నుంచి సమాచారం తెలుసుకున్న సిపిఎం బృందం కభేళా సెంటర్, రోటరీ నగర్ ప్రాంతంలో పర్యటించింది. ఈ సందర్భంగా సిపిఎం ఫ్లోర్‌లీడర్ సత్యబాబు మాట్లాడుతూ బుడమేరు ఆధునికరణ పనులు శాశ్వత నివారణ చర్యలు చేపట్టకపోతే విజయవాడ నగరం మరొక మారు ముంపు గురైయే ప్రమాదం ఉందన్నారు. ఏడాది అవుతున్న కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు బుడమేరు ముంపుకునివారణ చర్యలను చేపట్టకుండా గాలికి వదిలేసాయన్నారు. నగరంలో స్ట్రాంమ్ వాటర్ డ్రైన్ నిర్మాణానికి 289 కోట్లు మంజూరైన నిధులు విడుదల చేయకుండా రాష్ట్ర ప్రభుత్వాలు నగర అభివృద్ధికి ద్రోహం చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కమిటీ సభ్యులు యండి.మస్తాన్ జి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

ఓనమ్ స్టోర్ ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ఐకమత్యంగా కలిసి మెలిసి ఉండటం, సంప్రదాయాలు, పంటల కోతల సీజన్ ను అనుసరించి, సంబరాలను మరింత ఆనందకరంగా చేయడానికి అమేజాన్ ఆధ్వర్యంలో ఓనమ్ స్టోర్ ప్రారంభిస్తున్నట్లు సంస్థ ఇంచార్జి ఏ.శ్రీనివాసన్ ఒక ప్రకటనలో తెలిపారు. సంప్రదాయబద్ధమైన కసవు చీరలు, ధోతీలు నుండి ఓనమ్ సాధ్య అవసరాలు, పూజకు తప్పనిసరిగా ఉండవలసిన వస్తువులు, ఉంటాయని అన్నారు .ఆకర్షణీయమైన గహాలంకరణ వస్తువులు, కుక్ వేర్ వరకు ఈ స్టోర్ దేశవ్యాప్తంగా ఉన్న కస్టమర్ల కోసం ఓనమ్ స్ఫూర్తిని మరియు రుచుల్ని నిజం చేస్తోంది అని తెలిపారు. స్మార్ట్ ఫోన్లు, ఎలక్ట్రానిక్స్, ఫ్యాషన్ మరియు బ్యూటీ, కిరాణా మరియు ఇంటి అవసరాలపై 60 శాతం వరకు తగ్గింపుతో, అందిస్తున్నామని అన్నారు. పండగలను ఆనందంగా ఆహ్వానించడానికి అవసరమైన ప్రతిది వారు ఇక్కడ చూడవచ్చని తెలిపారు.

పిజిఆర్ఎస్‌లో వినతులు స్వీకరణ

ప్రజాశక్తి-విజయవాడ: ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కు వచ్చే ప్రతి అర్జీపైనా ప్రత్యేకంగా దష్టిసారించాలని, సమస్య పరిష్కారంలో ఉదాసీనతను ఎట్టిపరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని, నిర్లక్ష్యం వహిస్తే అధికారులపై సస్పెన్షన్ వేటు తప్పదని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ హెచ్చరించారు.సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పీజీఆర్ఎస్‌ను అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తోందని, ప్రజల సమస్యల పరిష్కార ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తోందని వివరించారు. ఈ నేపథ్యంలో ప్రజల జీవితాలతో ముడిపడిన అర్జీలపై ప్రత్యేక దష్టిపెట్టాలని, ప్రజల సమస్యలను తమ సమస్యలుగా భావించి పరిష్కారానికి కషిచేయాలని ఆదేశించారు. ఎండార్స్‌మెంట్ ఇచ్చేసి చేతులు దులుపుకుంటే సహించేది లేదని... తప్పనిసరిగా సమస్యకు సరైన విధంగా పరిష్కారం చూపాల్సిందేనని స్పష్టం చేశారు. మీ నిర్లక్ష్యం, ఉదాసీనత ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తుందని, అర్జీలను సరైన విధంగా పరిష్కరించలేనంత సమయం లేదా? రోజులో ఒక్క గంట అర్జీల పరిష్కారంపై పెడితే అద్భుతమైన ఫలితాలు వచ్చి, ప్రభుత్వం ఆశించినట్లు ప్రజల్లో సుపరిపాలనపై నమ్మకం ఏర్పడుతుందన్నారు.

విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల

కమాండ్ కంట్రోల్ రూమ్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను అదనపు కమిషనర్ డాక్టర్ డి చంద్రశేఖర్ నిర్వహించారు. సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 9 ఫిర్యాదులు అందగా అందులో పట్టణ ప్రణాళిక సంబంధించినవి 2, ఇంజనీరింగ్ 5, పబ్లిక్ హెల్త్ 1, ఎస్టేట్ 1 మొత్తం కలిపి 9 ఫిర్యాదులను అధికారులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ అమత్ డాక్టర్ లత, ఎస్టేట్ ఆఫీసర్ ఏ.శ్రీధర్ పాల్గొన్నారు.

దసరా ఉత్సవాల ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి-విజయవాడ సిటీ: ఇంద్రకీలాద్రిపై జరగనున్న దసరా శరన్నవరాత్రి మహోత్సవాలకు సంబంధించిన జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, విజయవాడ పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖర బాబు, మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర, దుర్గగుడి ఈవో వి.కె.శీనానాయక్ ఏర్పాట్ల పురోగతిని సమీక్షించడానికి అధికారులు సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మూల నక్షత్రం రోజున భారీగా తరలివచ్చే యాత్రికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని, వీఎంసీకి సమీపంలోని ఫ్లవర్ మార్కెట్ ఖాళీ స్థలాన్ని రెండో హోల్డింగ్ ఏరియాగా నిర్ణయించారు. యాత్రికులు రద్దీని నియంత్రించడానికి ఏర్పాటు చేయనున్న క్యూలైన్లను అధికారులు పరిశీలించారు. క్యూలైన్లు వినాయకుడి గుడి, సీతమ్మవారి పాదాలు, ఆర్ఈ చైనావాల్, టోల్‌గేట్, ఘాట్ రోడ్ మీదుగా అమ్మవారి ఆలయం వరకు విస్తరిం చేందుకు చర్యలు తీసుకోనున్నారు. గతంలో ఉన్న సమస్యలను అధిగమించి, రాత్రికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. దసరా ఉత్సవాల సమయంలో ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నారు. పార్కింగ్ స్థలాల గుర్తింపు, ట్రాఫిక్

మళ్లింపు మార్గాలపై పోలీస్ కమిషనర్ సమీక్షించారు. క్యూలైన్లలో యాత్రికులకు మంచినీరు, పాలు, అన్నప్రసాదం అందించే ఏర్పాట్లు చేయనున్నారు. దసరా ఉత్సవాలకు కట్టుదిట్టమైన భద్రత కల్పించేందుకు ఏర్పాట్లు ముమ్మరం చేశారు. ఆలయ పరిసరాలు, క్యూలైన్లు, ఘాట్‌లలో సీసీటీవీ కెమెరాల నిఘా పెంచనున్నారు. ఆలయ పరిసరాలు, నది ఘాట్‌లు, క్యూలైన్లలో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

పొట్టిశ్రీరాములు కళాశాలతో డేటా వ్యాలీ ఒప్పందం

ప్రజాశక్తి-విజయవాడ సిటీ: పొట్టిశ్రీరాములు చలువాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ విద్యార్థులకు మరింత మెరుగైన భవితను అందించేందుకు డేటా వ్యాలీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో ఆ సంస్థ సీఈవో చలమలశెట్టి పవన్‌కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ శరవణకుమార్ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా పవన్‌కుమార్ మాట్లాడుతూ రియల్‌టైమ్ ప్రాజెక్టులు, ఇంటర్న్‌షిప్‌లు, స్కిల్ డవలప్‌మెంట్ కార్యక్రమాల ద్వారా విద్యార్థులను పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దేందుకు ఈ ఒప్పందం దోహదపడుతుందన్నారు. అలాగే అతిథి ఉపన్యాసాలు, పరిశోధనా అవకాశాలు, కత్రిమ మేథస్సు రంగాల్లో తమ సంస్థ విద్యార్థులకు అండగా ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి చిట్టా అమర్‌సుధీర్, ప్రిన్సిపాల్ డాక్టర్ శరవణకుమార్, కోశాధికారి కాజా రాఘవయ్య, ఉపాధ్యక్షులు పొట్టి సురేంద్రకుమార్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పతంజలిశాస్త్రి, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ ఏ శ్రీనివాసరావు విభాగాధిపతి డాక్టర్ వి షణ్ముఖరావు తదితరులు పాల్గొన్నారు.

కెవికె ప్రోగ్రాం కోఆర్డినేటర్‌గా రవికిరణ్

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

మండలంలోని గరికపాడు కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్‌గా డాక్టర్ ఎం.రవికిరణ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో

ఏరువాక కేంద్రం కర్నూలులో వ్యవసాయ విస్తరణ విభాగములో శాస్త్రవేత్తగా పనిచేసి ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన కోఆర్డినేటర్ డాక్టర్ కే అచ్యుతరాజు బాపట్ల ఏరువాక కేంద్రానికి బదిలీపై వెళ్లారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-రెడ్డిగూడెం: ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన ఆర్థిక సహాయాన్ని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ సోమవారం లబ్ధిదారులకు అందజేశారు. లబ్ధిదారులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తాజాగా 29 మందికి రూ.12,25,239 మంజూరైనట్లు పేర్కొన్నారు. **మైలవరం:** ముఖ్యమంత్రి సహాయనిధి పేదల ఆర్థిక అవసరాలకు భరోసాగా నిలుస్తోందని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. మైలవరంలోని శాసనసభ్యుని కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. మండలంలో 37 మందికి

రెడ్డిగూడెంలో...

రూ.14,14,111 మంజూరయ్యాయని పేర్కొన్నారు. **నందిగామ:** ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యాలయంలో సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

పాముకాటుకు వ్యక్తి మృతి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

మండలంలోని కె.అగ్రహారం గ్రామానికి చెందిన ముంజల రమణయ్య (37) వ్యవసాయ కూలీ పని చేస్తూ జీవిస్తున్నాడు. సోమవారం తన పొలంలో గేదెలకు గడ్డి కోసం వెళ్లి గడ్డి కోస్తుండగా రక్తపింజర పాము రమణయ్యను కాటు వేసింది. దీనితో ఒక్కసారిగా కేకలు

వేయడంతో పక్క పొలంలోని రైతులు వచ్చి హుటాహుటిన జగ్గయ్యపేటలోని ప్రైవేట్ హాస్పటల్‌కు తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు.

పాలసీదారుల సేవలో అగ్రగామి ఎల్ఐసి

బీమా వారోత్సవాల ప్రారంభంలో వక్తలు

ప్రజాశక్తి-విజయవాడ: పాలసీదారుల సేవలో అగ్రగామి బీమా సంస్థగా ఎల్ఐసి ఉందని పలువురు వక్తలు పేర్కొన్నారు. స్థానిక భవానీపురం భారతీయ జీవిత బీమా సంస్థ నగర శాఖ-2 (685) ఆధ్వర్యంలో సోమవారం ఎల్ఐసి 69వ వార్షికోత్సవాల ప్రారంభ కార్యక్రమం జరిగింది. గొల్లపూడి మహాత్మా గాంధీ కమర్షియల్ కాంప్లెక్స్ అధ్యక్షులు పరుచూరి నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి, ప్రత్యేక సేవా కౌంటర్ ను ప్రారంభించారు. సీనియర్ బ్రాంచ్ మేనేజర్ కె.జయరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ ప్రపంచ అగ్రగామి బీమా సంస్థలలో ఎల్ ఐ సి ఉందని చెప్పారు. 30 కోట్ల మంది పాలసీ దారులు కలిగి ఉన్న ఎల్ఐసి నిరంతరం వారి సేవల మెరుగుదలకు కషి చేస్తున్నదని తెలిపారు. క్లయిమ్‌ల పరిష్కారంలో సైతం 90 శాతం పైగా సకాలంలో చెల్లిస్తున్న దేశీయ బీమా సంస్థ ఎల్ఐసి అని పేర్కొన్నారు. దేశ అభివద్ధికి సైతం లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు పెడుతున్న సంస్థ గా

కొనియాడారు. దేశ ఆర్థిక స్వావలంబనలో ఎల్ సి కృషి ఉందన్నారు. ప్రభుత్వం ఐదు కోట్ల పెట్టుబడికి కేవలం గత ఆర్థిక సంవత్సరంలోనే 7400 కోట్ల రూపాయల డివిడెండ్ చెల్లించిందని చెప్పారు. ప్రజల నమ్మకంతో ఎదిగిన ఈ సంస్థ అనేక అవార్డులను సాధించిందన్నారు. గత ఆర్థిక సంవత్సరం లో కేవలం ఒక్క రోజులోనే 5.8 లక్షల పాలసీలను పూర్తి చేసి గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్సులో స్థానం పొందిందని చెప్పారు. రానున్న రోజుల్లో పట్టాదారుల అవసరాలు తీరేట్లు పాలసీలను, వాటి సేవలను మెరుగుపరుచుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు కె మురళీకృష్ణ, సిహెచ్ కిషోర్ కుమార్, కె.సుధాకరరావు, అరుణ రావు, ఉద్యోగ సంఘాల నాయకులు ఎన్ఎంకె ప్రసాద్, ఎస్ ఏ సలీం, వి శ్రీనివాసులు, ఎన్.బాలాజీ సింగ్, కోటేశ్వర రావు, ఏజెంట్ల సంఘం నాయకులు ఎన్ వెంకటేశ్వరరావు, బీవీ బాల కోటేశ్వరరావు, లక్ష్మీ కుమార్, ఎస్ సాయి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఎంవి సుధాకర్ వందన సమర్పణ చేశారు.

విద్యుత్‌రంగ ప్రైవేటీకరణకు కుట్ర : యుటిఎఫ్

ప్రజాశక్తి-గన్నవరం : విద్యుత్ తయారు చేసేది ప్రభుత్వం.. దానిని సరఫరా చేసేది ట్రాన్స్కో.. సమస్య వస్తే పరిష్కరించేది అధికారులు.. కానీ స్మార్ట్ మీటర్ పెడితే బిల్లు కట్టించుకునేది అదాని... ఇదీ రానున్న రోజుల్లో పరిస్థితి. ఈ ప్రమాదాన్ని ప్రజలంతా ముందే గుర్తించాల్సిన అవసరం ఉందని రిటైర్డ్ యుటిఎఫ్ నేత కర్రా వరప్రసాద్ చెప్పారు. సోమవారం గన్నవరం లోని అట్లూరి శ్రీమన్నారాయణ మీటింగ్ హాలులో యుటిఎఫ్ ఆధ్వర్యంలో స్టడీ సర్కిల్ జరిగింది. ఐలూ నాయకులు అనుమోలు వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. వరప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం కనుసనల్లో నడుస్తున్న విద్యుత్తు రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించడానికి కేంద్ర ప్రభుత్వం, కూటమి ప్రభుత్వం కుట్రపన్నాయని చెప్పారు. ఇప్పటివరకు మనం కరెంటు వాడుకుని బిల్లు కట్టే వారమని, స్మార్ట్ మీటర్ పెట్టిన తర్వాత ముందుగానే డబ్బులు కట్టి కరెంటు వాడుకోవాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. స్మార్ట్ ఫోన్ రీఛార్జి లాగా ఇదేదో బాగుందని అనుకుంటా రేమో.. రీఛార్జ్ డబ్బులు అయిపోతే అర్ధరాత్రి కరెంటు కూడా ఆగిపోతుందని చెప్పారు. అర్ధరాత్రి రీఛార్జి చేద్దామన్నా ఫోన్లో డబ్బులు లేకపోతే తెల్లవారులు చీకట్లో మగ్గాల్సిందే అన్నారు. ఇంకా చెప్పాలంటే పోల్ మీద కరెంటు ఆగిపోతే బాగుచేసే నాథుడు కూడా ఉండరన్నారు. బిల్లుల మోత మాత్రం బాగా ఉంటుం దన్నారు.

మాట్లాడుతున్న కర్రా వరప్రసాద్

అందువల్ల స్మార్ట్ మీటర్ ప్రమాదాన్ని గమనించి వ్యతిరేకించాల్సిన అవసరం ఉందన్నారు. యుటిఎఫ్ జిల్లా కోశాధికారి మరీదు వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పసుపుపంటను పరిశీలిస్తున్న అధికారులు, రైతులు

పసుపు పంటలో సమగ్ర యాజమాన్య పద్ధతులపై శిక్షణ

ప్రజాశక్తి-కంకిపాడు : కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటశాల, ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో కంకిపాడు మంలడంలో మద్దూరు గ్రామంలో పసుపు పంటలో సమగ్ర యాజమాన్య పద్దతులపై శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి కృషి విజ్ఞాన కేంద్రం కార్యక్రమ సమన్వయ కర్త డాక్టర్ డి.సుధారాణి పాల్గొని రైతులకు శాస్త్రీయపరమైన సాగుకు సలహాలు, సూచనలు ఇచ్చారు. కృషి విజ్ఞాన కేంద్రం, ఉద్యాన శాస్త్రవేత్త డా. వి. మంజువాణి పసుపులో విత్తనం నుండి మరల విత్తనం తయారీ వరకు పసుపు సాగులో గల మెళకువలు, చీడపీడల నివారణ మరియు రసాయనాలను తగ్గించి జీవ సీలింద్ర నాసినుల ద్వార పసుపులో దుంప కుళ్ళు ఎవిధంగా తగ్గించుకోవచ్చో వివరించారు. ఉద్యాన విభాగం అధికారి శ్రీ.హర్ చంద్, మద్దూరు విఎఎ కళ్యాణ్ , కాసారనేనివరపాలెం సర్పంచ్ ప్రసాద్ , మద్దూరు సర్పంచ్ రామదాసు తదితరులు పాల్గొన్నారు.

అనాథ పిల్లలకు చేయూతనివ్వాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలోని పిల్లల సంరక్షణ కేంద్రాల్లో ఉంటున్న అనాథ పిల్లలకు చేయూతనిచ్చేందుకు సహృదయంతో ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మార్గదర్శులను కోరారు. సోమవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కలెక్టరేట్లోని తన చాంబర్లో బాలల సంరక్షణ సంస్థలకు జిల్లా స్థాయి ఆమోద కమిటీ సమావేశం జరిగింది. జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, సహాయ కలెక్టర్ ఫర్హీన్ జాహిద్ తో కలిసి జిల్లాలోని పిల్లల సంరక్షణ కేంద్రాల స్థితిగతులపై చర్చించి అర్హత గల సంరక్షణ కేంద్రాలకు అనుమతులు మంజూరు చేశారు. జిల్లాలో సంరక్షణ కేంద్రాల నిర్వహణకు మొత్తం 36 మంది దరఖాస్తు చేసుకోగా వాటిలో 23 కేంద్రాలకు ఆమోదం ఇస్తున్నట్లు కమిటీ నిర్ణయించింది. 23 కేంద్రాలలో 2 ప్రభుత్వ సంరక్షణ కేంద్రాలు కాగా, 21 ప్రభుత్వేతర సంస్థలకు (ఎన్జీవోలు) కమిటీ అనుమతులు మంజూరు చేసింది. ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ జిల్లాలోని వివిధ సంరక్షణ

కేంద్రాలలో ఉంటున్న 15 మంది అనాథ పిల్లలకు ప్రభుత్వ జీవో నెంబర్ 47 ప్రకారం వారికి అనాథ ధృవీకరణ పత్రాలు అందించారు. దీని ద్వారా వారికి విశ్వవిద్యాలయం స్థాయి చదువుల వరకు విద్యలో మూడు శాతం అదనపు రిజర్వేషన్ సౌకర్యం లభిస్తుందని కలెక్టర్ పిల్లలకు వివరించారు. అనాథ పిల్లలతో ఆయన ఆప్యాయంగా ముచ్చటిస్తూ బాగా కష్టపడి చదువుకో వాలని, జీవితంలో ఉన్నతంగా ఎదగాలని అభిలాషిం చారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పి సత్యనారాయణ, ఐసిడిఎస్ పిడి ఎంఎన్ రాణి, జిల్లా ప్రొబెషన్ ఆఫీసర్ సత్యవతి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ కే సువార్త పాల్గొన్నారు.

జాతీయ బిసి సంక్షేమ సంఘ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పద్మ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : జాతీయ బీసీ సంక్షేమ సంఘం మహిళ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గంగాపురం పద్మను నియమించారు. ఈ విషయాన్ని ఆమె సోమవారం విలేకరులకు తెలిపారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య తనను నియమించినందుకు ఆయనకు ఖ్యాతి తెచ్చి పెట్టే విధంగా బీసీల అభ్యున్నతికి కృషి చేస్తానని చెప్పారు.

విఆర్‌ఓలకు సన్మానం

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి మండలంలో గ్రామ రెవెన్యూ అధికారులుగా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన మత్తి గోపాలకృష్ణ, గొల్లపూడి రాజేంద్రుడులను తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం సన్మానించారు. తాసిల్దార్ బి వనజాక్షి, డిటి శ్రీలతలు దుశ్శలువలతో సత్కరించి జ్ఞాపకలు అందజేశారు. వీఆర్వోలు గోపాలకృష్ణ రాజేందర్ లో చేసిన సేవలను గుర్తు చేస్తూ వారిని అభినందించారు. రీసర్వే డి టి నీలిమ, ఆర్ఐ కృష్ణమోహన్, సీనియర్ అసిస్టెంట్ నరసింహారావు, జూనియర్ అసిస్టెంట్ యోచిత, ఉదయ్, వీఆర్వో సంఘ నేతలు పాల్గొన్నారు.

అధ్వానంగా జగనన్న కాలనీ

- డ్రైన్లు, రహదారులు లేక ఇబ్బందులు
- దుర్గంధం వెదజల్లుతున్న మురుగుగుంతలు

డ్రైన్లు లేకపోవడంతో పిచ్చి మొక్కలతో మురుగు నీరు నిలిచిపోయిన దృశ్యం

రోడ్లపై నిలిచిన వర్షపు నీరు

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ మండలంలో గత వైఎస్సార్‌సీపీ హయాంలో నిర్మించిన జగనన్న కాలనీలు అధ్వాన్నంగా మారాయి. కనీసం రహదారులు, డ్రైన్లు లేకపోవడంలతో స్థానిక ప్రజలు అవస్థలు పడుతున్నారు. ప్రధానంగా మల్లాయి పాలెంలో టిడ్కో కాలనీ సమీపంలో జగనన్న కాలనీ ఏర్పాటు చేశారు. వర్షం కురిసినప్పుడు రోజులు తరబడి నీరు నిలిచి మురికికూపంలా మారు తున్నాయి. రోడ్లపై వర్షపు నీరు నిలిచి రోడ్లు సైతం బురదమయంగా మారడంతో పాటు ఈ బురదలోనే రాకపోకలు సాగించవలసిన పరిస్థితి వస్తుందని కాలనీ వాసులు వాపోతున్నారు. అంతే కాకుండా కాలనీ పరిసరాల్లో పిచ్చిమొక్కలు ఉండటంతో విషసర్పాలు తిరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాలనీలో కనీస సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని స్థానికులు పేర్కొం టున్నారు. డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో ప్రతి ఇంటివద్ద నీరు నిలిచి మురుగునీరు పొంగిపొర్లడంతో పాటు రోడ్లపైనే నీరు నిలిచి దోమలు విజృంభిస్తు న్నాయని, ప్రస్తుతం కురిసే వర్షాలతో విషజ్వరాలు కూడా వచ్చే అవకాశం ఉందని ప్రజలు వాపోతున్నారు. కొన్ని చోట్ల కనీసం మట్టితో కూడా రోడ్లు లేకపోవడంతో కొందరు ప్రజలు ఇళ్ళ నిర్మాణాలు నిలిపివేసే పరిస్థితి నెలకొంది. మరికొంత మంది మురికి నీళ్ళలోనే ప్రయాణం సాగించాల్సి వస్తుందని చెప్తున్నారు. అంతే కాకుండా ఏదోవిధంగా ఇళ్ళ నిర్మాణాలు పూర్తి చేశారు కానీ రహదారులు లేకపోవడం వల్ల నూతన గృహాలు నిరుపయోగంగా మారుతున్నాయని ఆందోళన చెందుతున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాదిన్నర అవుతున్నా జగనన్న కాలనీలో సమస్యలు పరిష్కారం కావడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వాధికారులు, ప్రజాప్రతి నిధులు చొరవ తీసుకుని కాలనీ రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

ఇళ్ళ నిర్మాణం పూర్తయినప్పటికి రోడ్లు లేకపోవడంతో గృహప్రవేశం చేయక నిరుపయోగంగా ఉన్న కొత్త ఇళ్ళు

పిహెచ్‌సిలో సమస్యలు పరిష్కరించాలి : సిపిఎం

ప్రజాశక్తి -గుడివాడ : గుడివాడ యన్‌టిఆర్ కాలనీలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని సిపియం నాయకుల బృందం సోమవారం పరిశీలించింది. మరుగుదొడ్ల సౌకర్యం లేకపోవడం, ప్రాంగణం అపరిశుభ్రంగా ఉండడంపై ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు లంకా సురేంద్ర మాట్లాడుతూ అక్కడి వైద్యాదికారిణి రోగులను ఈసడిస్తూ మాట్లాడుతున్నారని ప్రజలు తెలుపుతున్నారన్నారు. సమీపంలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణాన్ని ప్రారంభించి, అసంపూర్తిగా వదిలివేశారని, ప్రస్తుత ఆరోగ్య కేంద్రం పక్కనే గల పాడుపడిన బి.సి. వసతి గృహం అసాంఘిక శక్తులకు అడ్డాగా మారిందన్నారు. సాయంత్రం వేళలో మహిళలు అటువైపుగా వెళ్ళాలంటే భయపడేపరిస్థితి నెలకొందని, తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపియం నాయకులు పి.రజని, యల్.సురేంద్ర, సిఐటియు నాయకులు యం లక్ష్మణరావు పాల్గొన్నారు.

ప్రసాద్ సేవలు ప్రశంసనీయం : ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి-అవనిగడ్డ : గురుకులాల్లో చదివిన ఎంతోమంది పేద విద్యార్థులు తమ ప్రతిభతో ఉన్నత అధికారులు అయ్యారని ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ తెలిపారు. సోమవారం అవనిగడ్డ మండల పరిధిలోని పులిగడ్డ ఏపీ ఆర్ ఎస్ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ ఎస్ టి పి కుమార్ ఉద్యోగ విరమణ సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బుద్ధ ప్రసాద్ ప్రిన్సిపాల్ కుమార్ సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ దంపతులను ఎమ్మెల్యే సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, ఎంఈఓ లు ఎన్ శివశంకరరావు, ఏ పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు

చంద్రబాబుకు పూలమాల వేస్తున్న విక్కుర్తి శ్రీనివాసరావు

కూటమి ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి : విక్కుర్తి

ప్రజాశక్తి-అవనిగడ్డ : చిత్తశుద్ధి , సంకల్పం ఉంటే సాధ్యం కానిది ఏదీ లేదని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరూపించారని ప్రముఖ పారిశ్రామికవేత్త కూటమి నాయకులు విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు ప్రశంసించారు. సోమవారం ఆయన పార్టీ కార్యాలయం వద్ద విలేకరులతో మాట్లాడుతూ శనివారం కుప్పం నియోజకవర్గంలో హంద్రీనీవా కాలవల విస్తరణ పనుల నేపథ్యంలో కృష్ణమ్మకు జలహారతి కార్యక్రమం లో ముఖ్యమంత్రి పాల్గొన్నారని, ఆ కార్యక్రమంలో పాల్గొనటానికి వచ్చిన ముఖ్య మంత్రి చంద్రబాబుని శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలసి పూలదండలతో సన్మానిం చినట్లు చెప్పారు. ఈ సందర్భంగా కొద్దిసేపు ముఖ్యమంత్రితో ముచ్చటి చ్చినట్లు తెలిపారు. మంచినీటి సాగునీటి విలువ తెలిసిన పార్టీ టిడిపి అన్నారు. టిడిపితోనే అభివృద్ధిసాధ్యమని అన్నారు. హంద్రీనీవా కాలువ విస్తరణ పనుల ద్వారా కుప్పం నియోజకవర్గంలో చివరి భూముల వరకు కృష్ణా జలాలు చేరతాయని ఈ సందర్భంగా శ్రీనివాస్ సంతోషం వ్యక్తం చేశారు.

బుడమేరు ముంపు సమస్యపై రాజీలేని పోరాటం

- శాశ్వత నివారణా చర్యలకు రూ.10 వేల కోట్లు కేటాయించాలి
- పట్టణ పౌర సమాఖ్య రాష్ట్ర కన్వీనర్ బాబూరావు
- కలెక్టరేట్ వద్ద బాధితుల నిరసన
- పిజిఆర్ఎస్‌లో కలెక్టర్‌కు వినతిపత్రాలు అందజేత

కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న ప్రజా సంఘాల నాయకులు, బుడమేరు బాధితులు

ప్రజాశక్తి-విజయవాడ: బుడమేరు ముంపు శాశ్వత నివారణా చర్యలకు రూ.10 వేల కోట్లు నిధులు కేటాయించేంత వరకు బుడమేరు ముంపు బాధితుల ఐక్యవేదిక ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని, అందుకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఎపి పట్టణ పౌర సమాఖ్య రాష్ట్ర కన్వీనర్ చిగురుపాటి బాబూరావు పేర్కొన్నారు. బుడమేరు వరద ముంపు నివారణకు శాశ్వత చర్యలు చేపట్టాలని, రూ.10 వేల కోట్లు నిధులు విడుదల చేయాలని బుడమేరు ముంపు బాధితుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టరేట్ వద్ద సోమవారం నిరసన తెలిపారు. అనంతరం పిజిఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ బుడమేరు వరద ముంపు శాశ్వత నివారణా చర్యలకు నిధులు పోరాడి సాధించుకోవాలని, దీనిలో ఐక్యవేదిక ఉద్యమాన్ని ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ముంపునకు శాశ్వత నివారణా చర్యలు తీసుకోకపోతే కూటమి ప్రభుత్వాన్ని ప్రజాక్షేత్రంలో నిలబెట్టాల్సి ఉంటుందన్నారు. పార్టీలకతీతంగా ప్రజలందరూ ఈ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. వర్షాలు వచ్చిన ప్రతి సారి ఎప్పుడెప్పుడు వరద వస్తుందేమోనని భయంతో ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా బిక్కుబిక్కుమంటూ ఉండాల్సి వస్తోందన్నారు. ఈ నేపథ్యంలో బుడమేరు ముంపు నివారణా శాశ్వత చర్యలను చేపట్టడంలో కూటమి ప్రభుత్వంగానీ, గత వైసిపి ప్రభుత్వంగానీ రెండూ దొందూ దొందేనని ఎద్దేవా చేశారు. గతేడాది వరదలు వచ్చిన సందర్భంలో ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టరేట్‌లో సిఎం చంద్రబాబు వారం రోజులు ఉన్నారని, వరద తీవ్రత, దాని ప్రమాదాన్ని, నష్టాన్ని గుర్తించినా నేటికీ ప్రభుత్వం ఒక్క పైసా పని కూడా ప్రారంభించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బుడమేరు ముంపు శాశ్వత నివారణ చర్యలకు రూ. 6,880 కోట్లు కావాలని సిఎం చంద్రబాబు కేంద్రంలోని మోడీని కోరినా నేటికీ ఒక్క పైసా కూడా విడుదల చేయలేదని మండిపడ్డారు. ఆనాడు వరదల సమయములో రూ.600 కోట్లు మేర దాతలు విరాళాల రూపంలో ఇస్తే వాటి జమా-ఖర్చుల వివరాలు పారదర్శకంగా జరగలేదని విమర్శించారు. బుడమేరు ముంపు శాశ్వత నివారణ చర్యలపై ఇంజినీరింగ్ నిపుణులు అనేక సిఫారసులు చేశారని గుర్తు చేశారు. బడుమేరుకు సమాంతరంగా ఒక కాలువ తవ్వాలని, దాంతో పాటు కృష్ణానదిలో లాగా రిటైనింగ్ వాల్ నిర్మించాలని, కృష్ణానదిలోకి వచ్చే డైవర్షన్ ఛానల్ వెడల్పు చేయాలని ఎన్నో సిఫారసులు చేసినా, కనీసం రూ. ఐదు వేల కోట్లు ఇవ్వలేరా అని ప్రశ్నించారు. బుడమేరు ముంపు బాధితుల ఐక్యవేదిక కన్వీనర్ ఎంవి ఆంజనేయులు మట్లాడుతూ బుడమేరు ముంపు శాశ్వత నివారణ చర్యలు చేపట్టేంత వరకు ఐక్యవేదిక రాజీలేని పోరాటం చేస్తుందన్నారు. వరదలు వచ్చి విజయవాడను ముంచెత్తి ఈ రోజుతో సంవత్సరం అయినప్పటికీ... ఇప్పటి వరకు వరద నివారణా చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. ప్రభుత్వం తీసుకున్న ఏకైక చర్య గండిపూడ్చడమేనని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని కేంద్రం నుంచి నిధులు తీసుకొచ్చి నివారణ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక నాయకులు జె మంగపతి, ఎస్‌కె సలీం, సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు, పౌరసంక్షేమ సంఘం నగర నాయకులు బి రమణారావు, కె దుర్గారావు, ఐద్వా నగర అధ్యక్షులు కె సరోజ, ఉపాధ్యక్షులు ఎస్‌కె షకీల, నాయకులు టి ప్రవీణ్, వై సుబ్బారావు, సోమేశ్వరరావు, ఎం బాబురావు, పిల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా: కలెక్టర్ లక్ష్మీశ

బుడమేరు వరద ముంపు శాశ్వత నివారణ చర్యలపై ముంపు బాధితుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో అసోసియేషన్లు, సంఘాలిచ్చిన అర్జీల అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. బుడమేరు ముంపు నివారణ చర్యలు ఇప్పటికే ప్రభుత్వం చేపట్టిందన్నారు. అన్ని విషయాలను తాను స్వయంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని కలెక్టర్ హామీనిచ్చారు.

నందిగామలో...

న్యాయవాదుల నిరసన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: నందిగామ బార్ అసోసియేషన్ న్యాయవాదులు కరీముల్లా, ఎ.నిర్మల్‌బాబుపై పోలీసుల అక్రమ చర్యలను నిరసిస్తూ సోమవారం జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అన్నెపాగ సుందరరావు ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ న్యాయవాదుల రక్షణ చట్టం తక్షణ అమలుకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అన్నెపాగ సుందరరావు, దాసరి నాగేశ్వరావు, గొనెల వెంకటేశ్వర్లు, జి శ్రీనివాస గౌడ్, ఎం ఆంజనేయులు, బి శ్రీధర్, ఎం మనోహర్, గురువులు రాజు, అశోక్, ఎం నరేష్, పల్లపు రవి, భిక్షమయ్య, అమ్ములు తదితరులు పాల్గొన్నారు. **నందిగామ:** నందిగామ బార్ అసోసియేషన్ న్యాయవాదులు పి.కరీముల్లా, ఎ.నిర్మల్ బాబుపై పోలీసుల అక్రమ చర్యలను నిరసిస్తూ నందిగామ బార్ అసోసియేషన్ లైబ్రరీ సెక్రెటరీ షేక్ ఆజాద్ ఆధ్వర్యంలో న్యాయవాదులు సోమవారం విధులు బహిష్కరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ న్యాయవాదుల రక్షణ చట్టం తక్షణ అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ స్టాలిన్, స్పోర్ట్స్ అండ్ కల్చర్ సెక్రటరీ రామారావు, సాంబశివరావు, నంద్రు శ్రీరామ్ మూర్తి, షేక్ దాదా హుస్సేన్ , శివరామకృష్ణ, లక్ష్మీకాంత్ భాస్కరరావు, అమీన్ సైదా, కృష్ణంరాజు దేవదాస్, నూతన్ అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కెరీర్ గైడెన్స్‌పై సదస్సు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: బ్లూమింగ్ డేల్ ఇంటర్నేషనల్ స్కూల్లో ఈ నెల 2వ తేదీన కెరీర్ గైడెన్స్‌పై సదస్సు నిర్వహించనున్నట్లు స్కూల్ అడ్మిన్ హెడ్ కె.పద్మలత తెలిపారు. నగరంలోని బ్లూ మింగ్ డేల్ స్కూల్లో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలు తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా విద్యా రంగంలో వస్తున్న నూతన కోర్సులు, వాటి వివరాలు, ఏ కోర్సు చదివితే దేశ, విదేశాలలో ఎటువంటి ఉపాధి అవకాశాలు ఉంటాయనేదానిపై నిపుణులు తెలియచేస్తారని అన్నారు. ఇందులో ప్రపంచ వ్యాప్తంగా అగ్రగణ్య విశ్వ విద్యాలయాల ప్రతినిధులు పాల్గొని కోర్సుల వివరాలు, స్కాలర్షిప్ సదుపాయాలు, గురించి తెలియచేస్తారని అన్నారు. విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు కూడా పాల్గొంటారని అన్నారు. తొలుత కార్యక్రమాన్ని స్కూల్ చైర్మన్ ఎ.విజయబాబు, డైరెక్టర్ సుభాష్ ప్రారంభిస్తారని తెలిపారు.

'బీటా' విజేతల ప్రకటన

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: బెస్ట్ ఇన్ టెక్ అవార్డ్స్ (బీటా) విజేతలను సోమవారం ఉదయం ప్రకటించారనీ నిర్వాహకులు కె.ఈశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పురస్కారాలు వివిధ శ్రేణుల్లో ఉత్తమమైన సామర్థ్యం చూపించిన వినియోగదారుల సాంకేతికత ఉత్పత్తుల విజయాన్ని బట్టి ఇస్తారన్నారు.అసాధారణ పనితీరును ప్రదర్శించిన మార్కెట్‌లో నిజమైన వినియోగదారుల నమ్మకాన్ని సంపాదించిన గాడ్జెట్‌లను గుర్తిస్తాయన్నారు .గుర్తింపు ప్రక్రియ సమగ్రమైన మార్కెట్ డేటా, టెక్నాలజీ నేపథ్యంలో కస్టమర్ల ఫీడ్ బ్యాక్ నుండి తీసుకుంటారని అన్నారు. ఉత్పత్తులు వివిధ మార్కెట్ సూచికలు ద్వారా నిరంతరంగా పనితీరును, వినియోగదారు సంతృప్తి స్థాయిలను ప్రదర్శించాయన్నారు.

5న జాబ్‌మేళా

ప్రజాశక్తి-తిరువూరు: తిరువూరు నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఈ నెల 5వ తేదీ ఉదయం 9 గంటలకు తిరువూరు శ్రీ వాహిని ఇంజనీరింగ్ కాలేజీలో అమర్ రాజా కంపెనీ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు తెలిపారు. నియోజకవర్గంలోని 600 మంది నిరుద్యోగ యువతకు అమర్ రాజా కంపెనీ ఉద్యోగాలు ఇవ్వనున్నట్లు చెప్పారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్, ఐటీఐ పాస్ లేదా ఫెయిల్ అయిన నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.

సహకార సంఘాల్ని బలోపేతం చేయాలి

కెడిసిసి బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్

మాట్లాడుతున్న కెడిసిసి బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్

ప్రజాశక్తి-విజయవాడ: రైతుల ఆర్థికాభివృద్ధి, సహకార సంఘాల సమర్థవంతమైన నిర్వహణ, పారదర్శక పాలన కోసంపిఎసిఎస్ ప్రెసిడెంట్స్‌కు సమగ్ర శిక్షణ అవసరమని మాజీ మంత్రి, కృష్ణాజిల్లా కెడిసిసి బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్ అన్నారు. సహకార రంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రైమరీ అగ్రికల్చరల్ కో-ఆప్‌రేటివ్ సొసైటీస్ (పిఎసిఎస్) ప్రెసిడెంట్స్ కోసం ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్ విజయవాడ బ్రాంచ్‌లో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా నెట్టెం రఘురామ్ మాట్లాడుతూ రైతుల ఆర్థికాభివద్ధి, సహకార సంఘాల సమర్థవంతమైన నిర్వహణ, పారదర్శక పాలన కోసం పిఎసిఎస్ ప్రెసిడెంట్స్‌కు సమగ్ర శిక్షణ అవసరమన్నారు. పరిపాలనా నైపుణ్యాలు, ఆర్థిక నిర్వహణ, రుణాల పంపిణీ విధానం, నూతన సాంకేతిక వినియోగం, రైతులకు సేవా దక్పథం వంటి అంశాలపై నిపుణులు మార్గదర్శనం అందించనున్నారని అన్నారు.'ఇటీవల కూటమి ప్రభుత్వ కృషితో కేడీసీసీ పరిధిలోని అన్ని పిఎసిఎస్‌లు లు కంప్యూటరైజేషన్ పూర్తి అయ్యాయన్నారు. పిఎసిఎస్ ప్రెసిడెంట్స్‌కు కంప్యూటర్ అవగాహన కూడా తప్పనిసరిగా ఉండాలన్నారు. డిజిటల్ టూల్స్ వినియోగంతో పారదర్శకత పెరుగుతుందని, రైతులకు సేవలు మరింత వేగవంతంగా అందించవచ్చని స్పష్టం చేశారు. మైలవరం, విజయవాడ రూరల్, పెనమలూరు, పామర్రు, గన్నవరం పరిధిలోని సుమారు 80 మంది పిఎసిఎస్ ప్రెసిడెంట్స్ ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు. నిపుణుల ఆధ్వర్యంలో చైర్పర్సన్లకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, ఆర్థిక క్రమశిక్షణ, సహకార రంగంలో సమర్థవంతమైన నిర్వహణపై శిక్షణ ఇవ్వబడిందన్నారు. ఇదేరీతిలో ఎన్‌టిఆర్ జిల్లాలోని నందిగామ, జగ్గయ్యపేట పరిధిలోని పిఎసిఎస్ ప్రెసిడెంట్స్ కోసం నందిగామలో శిక్షణ తరగతులు నిర్వహించబడతాయన్నారు.ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంకు సీఈఓ శామ్ మనోహర్, జిఎం రంగబాబు, చంద్రశేఖర్, ఆప్కాబ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీమా సొమ్ము అందజేత

ప్రజాశక్తి - రెడ్డిగూడెం

రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన టీడీపీ కార్యకర్త కుటుంబానికి మంజూరైన రూ.5 లక్షల ప్రమాదం బీమా సొమ్మును మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ సోమవారం అందజేశారు. మరో రూ.లక్షను బాధిత కుటుంబానికి తన సొంత నిధుల నుంచి అందజేస్తున్నట్లు ప్రకటించారు. వివరాలు ఇలా ఉన్నాయి. రెడ్డిగూడెం మండలంలోని మద్దులపర్వ ఐటీడీపీ అధ్యక్షుడు తీగల దుర్గాప్రసాద్ గతంలో జరిగిన రోడ్డుప్రమాదంలో మృతిచెందాడు. ఇతనికి తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ఉండటంతో టీడీపీ కార్యకర్తల సంక్షేమ నిధి నుంచి రూ. 5 లక్షల ప్రమాద బీమా మంజూరైంది. ఈ సొమ్ము అతని బ్యాంకు ఖాతాలో జమ చేసిన నగదు జమ ధ్రువీకరణ పత్రాలను ఎమ్మెల్యే వసంత కష్ణప్రసాద్ సోమవారం రెడ్డిగూడెంలో అందజేశారు. మరో రూ.లక్షను తన సొంత నిధుల నుంచి అందజేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కష్ణప్రసాద్ మాట్లాడుతూ తీగల దుర్గాప్రసాద్ అకాల మరణం బాధాకరమన్నారు. అతని పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థించారు. బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్థంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.